సెప్టెంబర్-2023

# హన్నాకృప

ఆధ్యాత్మిక మాస పత్రిక


సంపాదకులు :

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర**

B.A.,B.L.,



చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 350/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



చిరునామా :

ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ నెం. 51 , క్లాపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

సెల్ : 9440217726



బ్యాంకు అకౌంటు వివరాలు :

A/c Name: **K. Emmanial Rajendra**

A/c No.: **10957294340**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| జప్పత్వనేహు | కొడవటికంటి | 03 |
| నా చిత్తానుసారుడు | కొడవటికంటి | 06 |
| ప్రభువగు యెహోవాయే నా బలము | కె.ఇ.రాజేంద్ర | 08 |
| దేవుడిచ్చిన పరిచర్య | కె.ఇ.రాజేంద్ర | 13 |
| కొడవటికంటిగారి శ్రమ దినములు | కె.ఇ.రాజేంద్ర | 15 |
| హెచ్చించుకొనవద్దు | హన్నాకృప డెస్క్ | 16 |
| దేవుని దృష్టికి అసహ్యమైనది | హన్నాకృప డెస్క్ | 17 |
| కృపాదానం | హన్నాకృప డెస్క్ | 18 |
| షూనేమీయురాలు | హన్నాకృప డెస్క్ | 20 |
| అమూల్యమైన బహుమానం చిన్నపిల్లలకు | | 22 |
| పరిశుద్ధగ్రంథపరిశోధనా పట్టిక-14 | | 24 |





సీరియల్ నంబరు

# సంపాదకీయం....

హన్నాకృప పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

మా తండ్రిగారైన కొడవటికంటి సామ్యేల్ రాజేంద్రగారు ప్రభువు నందు నిద్రించి రెండు నెలలు అవుతుంది. ఆయన మరణించినప్పటికీ దేవుడు ఆయనను ప్రేమిస్తున్నాడని రుజువుపరుస్తూ కొడవటికంటిగారు చివరిగా రచించిన 'మిక్కిలి సాత్వికుడు' పుస్తకమును ముద్రించి ఆయన జన్మదినమైన ఆగష్టు 17వ తేదీన ఆవిష్కరింప చేశాడు. అందునుబట్టి దేవునికి కృతజ్ఞతలు తెలిజేయుచున్నాను. కొడవటికంటిగారు అపొస్తులుడైన పౌలు జీవిత చరిత్రను 'అపొస్తలుడు', 'బర్నబా', 'తిమోతి' అను మూడు భాగములుగా రచించారు. ఆ మూడు పుస్తకము లను కలిపి 'అపొస్తలుడు' అను పేరుతో ఒకే పుస్తకముగా ముద్రించాలని నాతో చాలాసార్లు అన్నారు. నేనైతే ముద్రణకు సిద్ధం చేసినప్పటికీ, ముద్రణకు అవసరమైన డబ్బులు లేకపోవడం వలన ముద్రించలేకపోయాము.

ప్రతి సంవత్సరం నాన్నగారి జన్మదినమును పురస్కరించుకొని నిర్వహించే 'హన్నాకృప' వార్షికోత్సవము నకు ఆహ్వానించడానికి చీరాలలోని బేర్ క్రిస్టియన్ హాస్పిటల్‌కు డా॥ నతానియేల్ ఫ్రెడ్రిక్ చిక్కాలగారిని ఆహ్వానించుటకు వెళ్ళినప్పుడు, నాన్నగారు చనిపోయిన విషయం తెలుసుకొని చాలా బాధపడ్డారు. నేను మీకు ఏ విధంగా సహాయపడగలని డా॥ ఫ్రెడ్రిక్‌గారు అడిగినప్పుడు, నాన్నగారు చివరిగా రచించిన 'మిక్కిలి సాత్వికుడు' పుస్తకమును ముద్రించి, వారినే ఆవిష్కరించమని అడినప్పుడు వారు సంతోషంగా ఒప్పుకున్నారు. అయితే నాన్నగారి ఆఖరి రచనను నాన్నగారికే అంకితమివ్వాలనే ఉద్దేశంతో 'అపొస్తలుడు' పుస్తకమును ముద్రించమని కోరినప్పుడు డా॥ ఫ్రెడ్రిక్‌గారు అందుకు సరిపడిన ఆర్థిక సహాయం అందించారు. అందుకు డా॥ ఫ్రెడ్రిక్‌గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. దేవాది దేవుడు అన్ని కాలములలోను ఆయన బిడ్డలపట్ల కలిగియున్న ప్రణాళికను నెరవేరుస్తాడని రుజువు చేశాడు. నాన్నగారు చనిపోయినప్పటికీ ఆయన రచనలు మరుగున పడకుండా కాపాడటానికి దేవుడు తన బిడ్డల ద్వారా నాన్నగారి రచనలన్నిటిని తిరిగి ముద్రించుటకు పూను కున్నాడు. దేవునికి స్తోత్రము. దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు కాబట్టి, దేవున్ని ప్రేమించే ఆయన బిడ్డలను ప్రేరేపించి నాన్నగారి పుస్తకములన్నిటిని దేవుడే ముద్రింప చేస్తాడని హృదయపూర్వకంగా నమ్ముతున్నాను.

నాన్నగారిని ప్రేమించిన ప్రతిఒక్కరూ, నాన్నగారు నాకు అప్పగించిన ఈ సాహిత్య పరిచర్య కొరకు ప్రార్థించాలని కోరుతున్నాను. దేవుడు మిమ్మును, మీ కుటుంబములను ఆయన రాకడ పర్యంతము సదా తోడైయుండి నడిపించును గాక! ఆమేన్!!

-కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర

**K. Emmanial Rajendra, SBI Main Branch, Ongole**
**A/c No. 10957294340**

సీరియల్

# జప్నత్పనేహు

(యోసేపు జీవిత చరిత్ర)

16

**- కొడవటికంటి**

చీకటి పడుతుంటే వియాన్‌కేసి చూశాడు. కానీ వియాన్ ముఖం ఆ ప్రక్కకి త్రిప్పుకొని ఏమిటో ఆలోచిస్తున్నాడు. దీని అతి ప్రాచీనమైన పేరు మెనెఫ్రూ. నైలునదికి తూర్పున అంతా జనసామర్థ్యము కలిగిన దేశం. అయితే పడమరన చచ్చిపోయిన వారిని పాతిపెట్టే సమాధులు. ప్రపంచంలో చనిపోయిన మనిషికి ఇక్కడ ఇచ్చే విలువ మరి ఎక్కడా ఇవ్వరు.

నోపు పట్టణం మధ్య ప్రాంతానికి వచ్చిన తర్వాత ఓను దేవాలయపు ప్రాంగణమంతా ఒంటెలను విశ్రమింపజేసి గుడారాలు బిగిస్తుండగా ఉదయాన్నే పోతీఫరు రథం వెంబడి వచ్చిన రౌతులలో ఇద్దరు గుర్రాల మీద వచ్చారు. వారి వెంబడి ఒక గుర్రం రౌతు లేకుండా ఉన్నది. అయితే దానికి జీను కట్టబడి ఉంది. వారిద్దరూ గుర్రాలు దిగి యూషను గుడారంలోకి వెళ్ళారు. కొంచెంసేపటికి ఒక బానిస యోసేపు వద్దకు వచ్చి "యజమాని పిలుస్తున్నాడు" అని చెప్పాడు. తను యజమాని గుడారంలోకి అడుగుపెట్టగానే వంగి నమస్కారాలు చేశాడు.

యూషను – "యోసేపూ! వీరి వెంబడి వెళ్ళు, ఉదయం మన దగ్గరికి వచ్చిన పోతీఫరు నిన్ను కొనుక్కున్నాడు. వెళ్ళి నమ్మకంగా ఆయన దగ్గర కొలువు చెయ్యి. వియాన్ ఇక్కడ లేడు. తర్వాత నిన్ను ఎప్పుడైనా కలుసుకోవచ్చు" అన్నాడు. తనని తీసుకొని వెళ్ళటానికి వచ్చిన రౌతులు వాకిలి వైపుగా నడిచారు.

అంటే తను ఒక్క నిమిషం కూడా ఈ గుంపులో ఉండడానికి వీల్లేదన్న మాట. యోసేపు బండబారిపోయినట్లుగా, అసలు మనసులోకి ఏ ఆలోచనా రానట్లుగా నిశ్చలమైపోయాడు. తానొక యంత్రమైపోయి వారి వెంబడి నడుస్తున్నాడు. కనీసం అటు ఇటు తల కూడా త్రిప్పలేదు. ఇప్పుడు విచారం లేదు, దిగులు లేదు, సంతోషం లేదు. వారితో పాటు గుర్రమెక్కి బయలుదేరాడు. నోపు పట్టణం విశాలమైన వీధులలో భటులు ఇద్దరు గుర్రాలను పరుగెత్తించకుండా కూర్చోగా, గుర్రాలు నడుస్తున్నాయి.

గుర్రాలు నడుస్తూనే ఉన్నాయి. ఈ సైనికులు నోపు భాషలో మాట్లాడుకుంటున్నారు. ఒక్కమాట కూడా యోసేపుకు అర్థం కావటం లేదు. కాని వాళ్ళు తన విషయమేమి ఆలోచించటం లేదు. అరగంటకు పైగా ప్రయాణం చేస్తున్నారు. సమయం గడిచేకొద్దీ వీధులలో జనసంచారమే పూర్తిగా తగ్గిపోయింది. చంద్రుడి వెలుతురులో విశాలమైన వీధులు తెల్లగా కనబడుతున్నాయి. పడమర దిశగా ప్రయాణం చేస్తుండగా నైలునది దగ్గరికి వస్తున్నట్లుగా – తడిసిన మట్టివాసన, తేమగాలి తెలియజేస్తున్నాయి. ఇప్పుడు భవనాలు ఏమీ లేవు. అక్కడక్కడా చిన్నచిన్న ఇళ్ళు గోడలు లేకుండా తడికలతో కప్పబడి ఉన్నాయి. ఉత్తరం వైపుగా నదికి కొంచెం దూరంగా ప్రయాణం చేస్తున్నారు.

ఎదురుగా చిన్న కొండలాంటి ఒక దిబ్బలాంటిది ఉంది. గుర్రాలు ఇప్పుడు దాన్ని ఎక్కుతున్నాయి. దానిపైకి వచ్చేటప్పటికి ప్రకాశమైన వెలుతురులో కంటిచూపు ఆనినంత దూరం ప్రశాంతమైన వీధులతో, ఆకాశాన్నంటే భవనాలతో ఈ భూమికి ఈ ఐగుప్తుకు ఈ నోపు పట్టణానికి సంబంధించిన మహానగరంలా ఉన్నట్లు కనబడుతుంది. ఆ వెలుతురు చూడగానే గుర్రాలు ఎవరూ చెప్పకుండానే వేగం పుంజుకున్నాయి. యోసేపు హృదయం దడదడ కొట్టుకుంటున్నా, ఆ మహాపట్టణం తొందరగా చూడాలనే తపన వీక్షించాలని అనిపించింది. ఆ చంద్రుని వెలుతురును మించిన వెలుతురును వెదజల్లుతున్న ఆ దీపాలు ఎక్కడ అమర్చబడ్డాయో అర్థం కావటం లేదు. ఇప్పుడు రాజ

ప్రసాదం వద్దకు వచ్చారు. చిన్నగా తలుపులు తెరుచుకున్నాయి. మొదట ఒక సైనికుడు దిగకుండానే తన గుర్రంతో సహా లోపలికి వెళ్ళాడు. తర్వాత యోసేపు తల వంచుకొని లోపలికి ప్రవేశించాడు.

ఇప్పుడు ఆ రహదారి రెండుప్రక్కల పూలమొక్కలతో నిండి ఉంది. వెనక్కి తిరిగి దాటివచ్చిన రాజప్రసాదం వైపు చూశాడు. దాదాపు మూడువందల నలభై అడుగుల పొడవు, నూట ఇరవై అడుగుల ఎత్తు, ఇరవై నాలుగు అడుగుల వెడల్పు ఉన్న ముఖద్వారం అది. దాని మొదలుకొని చుట్టూ తిరిగి వచ్చినా ఆ గోడ మీద ఎక్కడ చూచినా సైనికులే! వారి ప్రక్కనే అమర్చిన యుద్ధపరికరాలు. ఒక్క క్షణం ఆలోచిస్తే రాజుగారి కోట ఎన్ని మైళ్ళు వెళ్ళినా అంతం లేదు. కొంచెందూరంలో ఒక పెద్ద భవనం. దాని చుట్టూ పెద్ద అరణ్యంలాగా చెట్లు.

గుర్రాలు ప్రధాన వాకిలి దగ్గర ఆగాయి. రౌతులు గుర్రాలు దిగారు. యోసేపు కూడా దిగాడు. వాకిలి దగ్గర కావలి వానికి యోసేపును అప్పగించి వెళ్ళారు. వాకిలి ప్రక్కగా ఒక చిన్న వసారా ఉంది. దానిలో ఒక బల్ల ఉంది. ఆ కాపలాదారు ఆ బల్లపై కూర్చోమని సైగచేశాడు. యోసేపు మంచినీళ్ళు కావాలని సైగచేశాడు. అక్కడికి కొంచెం దూరంలో చెట్టు క్రింద ఎత్తుగా కట్టబడిన నీళ్ళ తొట్టె చూపించగా యోసేపు అక్కడికి వెళ్ళి కడుపునిండా నీళ్ళు త్రాగి వచ్చాడు. 'ఇప్పుడు ఆలోచించవచ్చును' అనుకున్నాడు.

ఐగుప్తు రాజు – ఫరో యొక్క కోట ఇది. ఇందులో తను చేరిన భవనంలాంటి ఇల్లు పోతీఫరుది. తను ఇప్పుడు ఆ ఇంటి బానిస. అవును! తన తండ్రి దగ్గర ఎంతో మంది బానిసలున్నారు కదా! అటువంటప్పుడు ఫరో సేవకులలో ముఖ్యుడైన వానికి కూడా బానిసలు అవసరమే కదా!

దాదాపు మధ్యరాత్రి అవుతుంది. ఆ రాత్రి అక్కడ ఆ ప్రధాన ద్వారం వద్ద ఇద్దరు కాపలాదారులు ఉన్నారు. వారిలో ఒకడు వచ్చి తన వెంబడి రమ్మని సైగ చేశాడు. యోసేపు అతని వెంట నడుస్తున్నాడు. ఆ పెద్ద భవనం వెనుక భాగంలో ఉన్న రెండు ఇళ్ళలో ఒకదాని దగ్గర ఆగి తాళం తీసి లోపల దీపం వెలిగించాడు. అతను మాట్లాడుతూ చేసిన సైగ ద్వారా అక్కడ పండుకోమని చెప్పాడని అర్థమైంది. అతను వెళ్ళిపోయిన తర్వాత యోసేపు లోపలికి వచ్చి పండుకున్నాడు. తన పేరు యోసేపు, తన తండ్రి పేరు యాకోబు, తన తల్లి చనిపోయింది, తనకు ఒక చిన్న తమ్ముడు, ఒక దేవుడు కూడా ఉన్నాడు అనుకుంటూ నిద్రపోయాడు.

ఇంకా తెల్లవారలేదు. ఇప్పుడు తను గుడారంలో పండుకోలేదు. రాత్రి జరిగిన విషయాలన్నీ ఒక దాని తర్వాత ఒకటి గుర్తుకొస్తున్నాయి. ఈ రాజప్రసాదము రాత్రిపూట కూడా పట్టపగల్లాగా వెలిగి పోవటం, రాజ ప్రసాదంలోనే మైళ్ళ కొలది ప్రయాణం, తన క్రొత్త యజమాని ఇల్లు, మంచినీళ్ళు త్రాగటం, తనని ఈ గదికి ఒక సైనికుడు తీసుకొని రావటం, రాత్రి భోజనం లేదు. కడుపులో మంట పుడుతుంది. కొద్దికొద్దిగా వెలుతురు వస్తుంది. తన జీవితం ఆకస్మికంగా అన్ని మలుపులు తిరగటం – తన వయసున్న అందరి జీవితాలు ఇలానే ఉన్నాయా? లేవు. అందరూ వారి వారి తల్లిదండ్రుల దగ్గర నుండి అనుకోకుండా దూరం చెయ్యబడరు. రాజకుమారునిలాగా బ్రతికిన వాళ్ళందరూ బానిసలుగా అమ్మబడలేదు. తనకు ఏదో కొంతమేలు జరిగిందని, జరుగవలసిన కీడు జరుగకుండా తప్పించబడినట్లుగా తృప్తి పొందటమే కానీ, అసలు ఇది మాత్రం తనకే ఎందుకు జరగాలి?

తన తండ్రి పన్నెండుమంది కొడుకుల్లోకెల్లా తాను మాత్రమే ఈ శిక్షలకు అర్హుడనా? తను తెలిసి ఏమి పాపం చేశాడు? ఇంతవరకు ఇసుకలో నెలరోజుల ప్రయాణం కొంతవరకు బాగానే జరిగింది. క్రొత్త క్రొత్త పరిచయాలు – మంచి పరిచయాలు. క్రొత్త ప్రదేశాలు క్రొత్త దేశాలు చాలా వరకు హృదయాన్ని పులకింపచేశాయి.

ఇప్పుడు ఒంటరిగా బంగళావంటి ఈ ఇంట్లో తనకు తెలిసి షెకెములో ఉన్నప్పుడు ఇంత ఖరీదైన ఇల్లు కాకపోయినా ఇటువంటి ఇంట్లోనే ఉన్నాడు. ఇంట్లో ఉండే

మనుష్యులనుబట్టే కదా సుఖసంతోషాలు. అసలు ఇక్కడైనా తను స్థిరంగా ఉంటాడో లేకపోతే మళ్ళీ వేరే ఎవరికైనా అమ్మబడతాడో? కనుక వియాన్‌తో ఉన్నంతగా ఎవరితోను ప్రేమగా ఉండకూడదు అనుకున్నాడు.

తలుపు తెరుచుకుంది. ఎక్కువ వెలుతురు ఇంట్లో ప్రవేశించింది. యోసేపు లేచి కూర్చున్నాడు. తల మీద గుడ్డ వేసుకొని తాడుతో నొసలు మీద కట్టుకున్నాడు వచ్చినతను. అతని భాషలో ఏదో చెప్పాడు. అర్థం కాలేదు. లేచి అతనితో బయటకు వచ్చాడు. బయట అన్నీ చెట్లే. కాని శుభ్రంగా లేవు. చెట్ల క్రింద ఎండిన ఆకులు అసహ్యంగా పడి ఉన్నాయి. చక్కని పూలచెట్లు ఉన్నాయి. వాటిని సరిగా ఆదరించే వారు లేనట్లుగా ఉంది.

తూర్పుతట్టుండే సింహద్వారం వైపుగా వెళ్ళాడు. పనివాళ్ళు అటూ ఇటూ తిరుగుతున్నారు. కాని వారేమి ప్రత్యేకమైన బాధ్యత కలిగి పనిచేస్తున్నట్లు కనిపించలేదు. ప్రధాన ద్వారపాలకులు మాత్రం బయట నుండి ఎవరినీ లోపలికి రాకుండా చూడటమే కాని, లోపల ఎవరు ఏమి చేస్తున్నా వారికి సంబంధం లేనట్లుగా బళ్ళాలు చేత పట్టుకొని నిలబడి మాట్లాడుకుంటున్నారు.

వాళ్ళంతా యాంత్రికంగా పనిచేసే బానిసలే. వారికి సొంత ఆలోచనలు, సొంత కోర్కెలు, సొంత ఉద్దేశాలు ఉండవు, ఉండకూడదు. వారికి చెప్పబడినట్లు వారు చెయ్యాలి. ఎక్కువ చేయకూడదు. తక్కువ చేయకూడదు. ఆ ప్రధాన భవంతి ముందు చక్కని పూలచెట్లు ప్రహరీగోడ దగ్గర ఉండే ప్రధాన వాకిలి వరకు ఉన్నాయి.

కొంతమంది వాటికి నీళ్ళు పోస్తున్నారు. అటుగా తిరిగి రాత్రి తను పండుకున్న ఇంటికి వచ్చాడు. ఆ ఇంటి చూట్టూ తిరిగి వచ్చేలోపు దాదాపు ఇంవైమంది పనివాళ్ళని, పదిమంది సిపాయిలను తను చూశాడు. వారు కూడా తనని చూశారు. ఒక్కడైనా తనను ఏమి అడుగలేదు. మన కెందుకు? అని అనుకున్నారు. అయితే ఈ పని వారందరినీ ఎవరు అదుపుచేస్తారు? ఈ ఇంటి యజమానుడా? లేక గృహనిర్వాహకులెవరన్నా ఉన్నారా?

చెట్లే కాకుండా చాలా ఇనుము, ఇత్తడి, కంచు సామాను బయట కుప్పగా పడేసి ఉన్నాయి. అవి ఎప్పుడు శుభ్రం చేస్తారో! తనకు విపరీతమైన ఆకలి వేస్తుంది. ఏమి చెయ్యాలి? ద్వారపాలకుల యొద్దకు వెళ్ళి వంగి నమస్కారం చేశాడు. వాళ్ళు ఏమి కావాలి? అన్నట్లు చూశారు.

"యజమాని ఎక్కడ?" అని అడిగాడు. తన భాష వాళ్ళకి తెలీదు. కాని వాళ్ళ భాష తన భాషలో కలుస్తుండటం చూసి ఆశ్చర్యపోయాడు. వాళ్ళకి సైగచేసి ఎలా మాట్లాడాలో తెలియలేదు. వాళ్ళలో ఒకతను తనను దగ్గరకు రమ్మన్నాడు. దగ్గరకు వెళ్తే ఏదో చెప్పాడు వాళ్ళ భాషలో.అక్కడివాళ్ళకి అర్థమైంది తను పరవాసినని. భవంతి వాకిలి దగ్గరున్న బంట్రోతు తనను పిలిచి సిరియాభాషలో మాట్లాడాడు. హమ్మయ్య! సిరియాభాష తెలిసినవాడు ఒక్కడైనా ఉన్నాడని సంతోషించాడు. తనకు పూర్తిగా సిరియాభాష రాకపోయినా కొద్దికొద్దిగా వస్తుంది అన్నాడు యోసేపు. **(సశేషం)**

**ఫోన్‌పే ద్వారా లేదా గూగుల్ పే ద్వారా**
**చందా పంపించాలంటే**
**ఈ క్రింది క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి**

Scan & Pay Using PhonePe App

Emmanial Rajendra

# నా చిత్తానుసారుడు



(దావీదు జీవిత చరిత్ర)

– కొడవటికంటి

''అమ్మా, రాజుగారి ఆజ్ఞ అయింది. సేవకులు యోనాతానుగారు ఆజ్ఞపొంది వెళ్ళిపోయారు. ఇప్పుడు మీరు రాజుగారి దగ్గరకి వెళ్తే ఫలితం ఏమి ఉంది. యువరాజుగారిని పట్టుకోవాలి" అని అన్నది. మీకాలు క్షణం ఆలస్యం చేయ కుండా యోనాతాను నివాసం వైపు బయలు దేరింది.

ఏనాడు తన ఇంటికి రాని చెల్లెలు మీకాలును చూడగానే రాజాజ్ఞ ఆమె తెలుసుకుందని అర్థమైంది. ఆమె దగ్గరకు రాగానే. "మీకాలు, నీ కంటే ముందు దావీదు నా ప్రాణము. నా ప్రాణము అతని ప్రాణమునకు అడ్డం నీవు నిశ్చింతగా వెళ్లు అన్నాడు.

ఒక్క క్షణం అన్న ముఖంలోకి చూసింది. ఆ మాటలలోని యధార్థత ఆమెకు తెలుసు. కళ్ళ వెంబడి బొటబొట నీళ్ళు కారుతుంటే అవి పైటతో తుడుచుకొంటూ వెనుతిరిగింది. యోనాతాను షేలహుని పిలిపించాడు.

"షేలహు, దావీదు ఎక్కడ?" అన్నాడు.

"తన దండు నాయకులతో కోట ఉత్తరమువైపు ఉన్నాడు" అన్నాడు.

"వెంటనే నా ఇంటి వెనుక గదికి ఎవరూ చూడకుండా తీసికొనిరా" అని కూర్చున్నాడు. అరగంటలో దావీదు వచ్చాడు.

దావీదును చూడగానే యోనాతాను వెళ్ళి కౌగిలించు కొన్నాడు. ఈ హఠాత్ పరిణామము దావీదుకు అర్థం కాలేదు.

"నా తండ్రి అయిన సౌలు నిన్ను చంపవలెనన్న ప్రయత్నం మీద ఉన్నాడు" అని చిన్నగా అని అటు ఇటు చూసి కాబట్టి నీవు ఉదయం వరకు జాగ్రత్తపడి రహస్యమైన స్థలమున దాగియుండుము. నేను నా తండ్రియొద్ద నిలబడి నిన్ను గూర్చి మాటలాడిన తరువాత నిన్ను గూర్చి నాకేమైన తెలిసిన యెడల నీవు ఉన్న చేనిలో దానిని గూర్చి నీకు తెలియ జెప్పుదును అని దావీదు దుస్తులు మార్చి సేవకుని దుస్తులు అతనికి ధరింపజేసి వెనుక ద్వారం ద్వారా పంపి వేశాడు.

ఉదయాన సౌలు వ్యాయామం నిమిత్తము చేని యొద్దకు వెళ్ళినప్పుడు యోనాతాను ఆయనను కలిసాడు. ఏదో ముఖ్యమైన విషయం మాట్లాడటానికి యోనాతాను వచ్చెనని సౌలు తన దగ్గర ఉన్న సేవకులను పంపివేశాడు.

యోనాతాను దగ్గరగా వచ్చి, "నీ సేవకుడైన దావీదు నీ విషయంలో ఏ తప్పిదమును చేసినవాడు కాక బహు మేలు చేసెను గనుక, రాజా! నీవు ఆతని విషయంలో ఏ పాపమును చేయకుందువుగాక, అతడు ప్రాణమునకు తెగించి ఫిలిష్తీయుని చంపగా యెహోవా ఇశ్రాయేలీయుల కందరికి గొప్ప రక్షణ కలుగజేసెను. అది నీవే చూచి సంతోషించితివి గదా! నిష్కారణంగా దావీదును చంపి నిరపరాధి యొక్క ప్రాణము తీసి, నీవెందుకు పాపము చేయుదువు" అని అన్నాడు.

యోనాతాను మాట్లాడినంతసేపు సౌలు మౌనంగా విన్నాడు. తల ఎత్తి యోనాతానును చూచి "అతనికి మరణ శిక్ష విధింపను" అన్నాడు.

యోనాతాను ముఖం ఇంకా దుఃఖముగా ఉండటం చూసి "యెహోవా జీవముతోడు" అని ప్రమాణము చేసాడు.

యోనాతాను మీకాలు దగ్గరకి వెళ్ళి సంగతి చెప్పి మీకాలు ద్వారా దావీదు దాగిన స్థలము తెలుసుకొని దావీదును వెంటబెట్టుకొని సౌలు యొక్క సభాస్థలికి వచ్చాడు.

రెండు నెలలు గడిచిపోయాయి. గడచిన చేదు నిజాలు అన్ని మరువబడ్డాయి. ఫిలిష్తీయులతో యుద్ధంచేసి వారిని ఓడించి వెనుకకు పారదొలి గొప్పవధచేసి తిరిగి వచ్చాడు దావీదు. ఇంతకుముందు ఎన్నడూ లేనంతగా ఫిలిష్తీ యులు హతులయ్యారు.

దావీదు గిబియాకు తిరిగి వచ్చినప్పుడు అతనికి గొప్ప స్వాగతం లభించింది. అది చూచిన సౌలు మరలా పిచ్చి

పట్టినవానిలా అయిపోయాడు. మరలా దావీదు సితారా తీసుకొని వాయించటం మొదలుపెట్టాడు. మనసు ఏదో కీడు శంకిస్తున్నది. ఒక కంట సౌలును కనిపెడుతూనే ఉన్నాడు.

సౌలు యొక్క కదలికలు గమనిస్తూ సితారా వాయిస్తుంటే సౌలు చేతిలోని ఈటె పైకి లేచినప్పుడు వెంటనే సితారా చేత్తో పట్టుకొని ప్రక్కకి తప్పుకొన్నాడు. ఈటె గోడకు నాటింది.

దావీదు కోపంతో ఇంటికి వెళ్ళిపోయాడు.

సౌలు తన సేవకులను పిలిచి రేపు ఉదయాన్నే దావీదును చంపవలెనని ఆజ్ఞ ఇచ్చాడు. రాత్రి జామున అయితే తన కుమార్తెకు ఏదైనా అపాయం కలుగవచ్చును కనుక రాత్రి అతని ఇంటి దగ్గర పొంచియుండి ఉదయాన్నే దావీదును పట్టుకొని చంపమన్నాడు.

మీకాలు పనికత్తె విన్ని వచ్చి రాజసైనికులు ప్రత్యేక ద్వారం వద్ద, పూతోట వద్ద పొంచి యున్నారని చెప్పింది. మీకాలు దావీదు గదికి వచ్చి సంగతి చెప్పి అతనిని కిటికి గుండా క్రిందికి దించింది. దావీదు ఆ రాత్రి రాజమార్గమున కాకుండా అడవి మార్గములో నడచి రామా చేరాడు.

దావీదును కిటికి గుండా క్రిందికి దించిన తర్వాత మీకాలు పూజగదిలో గృహదేవత బొమ్మ పెద్దది తీసుకొని వచ్చి దావీదు పండుకొనే మంచం మీద పెట్టి తాను చలికి వేసికొనే మేకబొచ్చు తలవైపున ఉంచి దుప్పటితో కప్పి వేసింది.

ఉదయాన్నే సౌలు పంపిన భటులు వచ్చి దావీదును రాజు పిలుస్తున్నారని చెప్పారు.

దావీదు ఆరోగ్యం సరిగా లేనందున మంచం మీద పండుకొని ఉన్నాడని చెప్పింది. సౌలు ఆ మాటవిని మంచంతోపాటు అతనిని తీసుకొని రమ్మన్నాడు. భటులు వెళ్ళిన తర్వాత ఆయనే స్వయంగా బయలుదేరాడు. ఇంటిలోనికి వచ్చినప్పుడు మంచం మీద మేకబొచ్చు, దుప్పటి కనిపించింది.

“తప్పించుకొని పోవునట్లుగా నీవు నా శత్రువుని పంపివేసి నన్నిలాగున ఎందుకు మోసపుచ్చావు?” అన్నాడు దుప్పటి చూపిస్తూ.

“నేనెందుకు నిన్ను చంపవలెను నన్ను పోనిమ్మని ఆయన నాతో అనినందున అలా చేశాను” అన్నది.

సౌలు సైనికులతో తిరిగి వెళ్ళిపోయాడు.

చిన్నప్పటి నుండి తండ్రి ఎంతో గారాభంగా పెంచాడు తన మాటకు ఎదురు లేకుండా. ఈనాడు తన పెనిమిటిని చంపటానికి ఎందుకింత తాపత్రయపడు తున్నాడు. ఎన్ని అవకాశాలున్నా దావీదు తన జీవితంలో అడుగుపెట్టెంత వరకు తనకెన్ని ఆశలు ఉన్నా అవన్ని దావీదు కొరకు దాచి ఉంచింది.

కాని తాను ఊహించిన వీరునిలా దావీదు ఎన్నడూ నడుచుకోలేదు. సహస్రాధిపతి అయిన తరువాత కూడా ఆ చక్కని ముఖం సౌమ్యంగానే ఉంది. కాని కరకుగా మారలేదు. అవసరమైతే తన తండ్రి మీద కూడా ఎదురు తిరిగి జయించగలడు. సైన్యంలో అతని పలుకుబడి అలా ఉన్నది. ప్రజలలో అతనంటే అంత అభిమానం. అయినా అతను తన శౌర్యాన్ని తన తండ్రి వలన ప్రాణాపాయ స్థితిలో కూడా చూపలేదు.

ఇక తన జీవితంలో దావీదును ఈ రాజనగరిలో చూస్తాననే నమ్మిక పోయింది. తాను దావీదు వెంట వెళ్ళటానికి ఎలా వీలవుతుంది. దావీదును చూడకుండా తాను జీవించగలదా? ఆ విషయం తలచుకుంటేనే తనకు వృద్ధాప్యం వచ్చినట్లుగా అనిపిస్తుంది. దావీదుకు దేవుని మీద ఎనలేని నమ్మిక తనకు ఆ విషయం చెప్పినవారు లేరు. తాను వినేస్థితిలో పెరగలేదు. పెద్దన్న యోనాతానుకు దేవుని మీద ఎంతో నమ్మిక దావీదు మీద ఎంతో ప్రేమ. ఇది ఒకందుకు మంచిది అయింది.

రోజురోజుకు తనకు బ్రతకాలనే ఆశ చచ్చి పోతుంది. దావీదుతో దాంపత్యం కొద్దికాలమైనా తనలోని అహాన్ని పూర్తిగా తీసివేసింది.

**(సశేషం)**

సాక్ష్యము

# ప్రభువగు యెహోవాయే నాకు బలము

హన్నాకృప పత్రిక ఎడిటర్‌గా, చదువరులకు పత్రికా ముఖంగా పరిచయమున్నను, నా వ్యక్తిగత జీవితంలోని కొన్ని సంఘటనలు చదువురుల విశ్వాస జీవితం బలపడ టానికి దోహదపడగలవని ఆశించి నా స్వగతమును సాక్ష్యముగా తెలియజేయుచునాన్నను.

ఒంగోలు వాస్తవ్యులైన కొడవటికంటి కృపాదానం, హన్నమ్మగార్ల ప్రథమ కుమారుడు సామ్యేల్ రాజేంద్రగారికి రెండవ కుమారునిగా నేను జన్మించాను. మా తాతగారు ఉపాధిని విడిచిపెట్టి, 12మంది పిల్లల పోషణాభారం దేవునిపై మోపి, బంధువుల, స్నేహితుల ఛీత్కారాలను నిర్లక్ష్యపెట్టి విశ్వాసంతో దేవుని సేవ చేశారు. నా చిన్న తనంలో మా నాన్నగారు ప్రతిరోజు ఉదయం, రాత్రి ఇంట్లో కుటుంబ ప్రార్ధన ఖచ్చితంగా జరిపేవాడు. మా నాయనమ్మ హన్నమ్మగారు దగ్గర కూర్చోబెట్టుకొని వాక్యము చెప్పేది. యౌవనస్తుడిగా ఉన్నప్పుడు మా మేనత్త కొడుకు గ్రిఫ్పన్ లీడర్‌షిప్‌లో యూత్ మీటింగ్‌లో చురుకుగా పాల్గొనే వాడిని. ఇవన్నీ నేను దేవునిలో ఎదగటానికి దోహదపడ్డాయి. ఇటువంటి కుటుంబ నేపథ్యం వలన నేను చిన్నతనం నుండి 'దేవుడు' అన్న అవగాహనతోనే పెరిగాను. నా విశ్వాస జీవితంలో అది నాకు ఉపయోగపడింది.

కొన్ని కుటుంబ పరిస్థితుల కారణంగా బాగా చదువుకో వాలన్న నా కోరిక సకాలంలో నెరవేరలేదు. ఇంటర్మీడియట్ విద్యను అర్థాంతరంగా నిలిపి వేయడం జరిగింది. అప్పటి నుండి నేను ఒంగోలులోనే తాతగారి ఇంట్లో ఉంటూ, ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తూ ప్రైవేటుగా డిగ్రీ చేరాను. 1991లో శ్రీదేవితో నాకు వివాహమయ్యింది. 1992లో నా భార్య గర్భవతి అయినప్పుడు బిడ్డ ఆడ, మగ తెలియక పోయినప్పటికీ ప్రథమ ఫలము దేవునికి అని నిర్ణయించు కున్నాను. ప్రసవ సమయంలో కాన్పు కష్టమవుతుంది ఆపరేషన్ చేయాలని చెప్పారు. అయినా బిడ్డను దేవునికి ఇచ్చాను కాబట్టి దేవుడే చూసుకుంటాడు. ఒకవేళ దేవుడు బాధ్యత తీసుకోకుంటే తల్లి, బిడ్డ చనిపోతే అదే దేవుని చిత్తం అని ఆలోచించుకొని, ఏ మాత్రం సంకోచించకుండా ఆపరేషన్ చేయడానికి వీల్లేదని చెప్పాను. ఒక గంట తర్వాత ఆపరేషన్ లేకుండానే సుఖ ప్రసవంతో మగబిడ్డ జన్మించా డని చెప్పారు. చెప్పలేని సంతోషంతో పాటు ఆయన మీద ఆధారపడితే ఆ ప్రభువు ఖచ్చితంగా మన పక్షాన నిలబడతా డని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాను. ఆ అనుభవం నన్ను దేవునికి మరింత దగ్గర చేసింది. అప్పటి నుండి నేను ప్రతి విషయాన్ని దేవుని కోణంలో చూడటం ప్రారంభించాను.

నేను పని చేసే ప్రింటింగ్ ప్రెస్ ఓనరు నా మీద నమ్మకంతో ప్రెస్ బాధ్యత అంతా నా మీదనే పెట్టి వేరే పనులు చూసుకొనేవాడు. అదే సమయంలో ఆఫీసులో సహాయం చేయమని నాన్న కోరారు. నేను ప్రెస్ మానేస్తే నన్ను నమ్మిన ఓనరుని మోసం చేసిన వాడిని అవుతానేమో అనిపించినా కన్నతండ్రి మాటకే విలువ ఇచ్చి, ప్రెస్ పని మానేసి నాన్నకి ఆఫీసులో సహాయపడటానికే నిర్ణయించు కున్నాను. ఆ సమయంలో నేను డిగ్రీ పాసై, 'లా కోర్సు'లో చేరాను. అప్పటికే నాన్న పుస్తకాలు వ్రాయడం ప్రారంభిం చాడు. ఆ పుస్తకాలు ప్రింట్ చేయడం కోసం నన్ను ప్రింటింగ్ ప్రెస్ పెట్టమని అడిగారు. నాకు మనఃస్ఫూర్తిగా ఇష్టం లేకపోయినప్పటికీ తండ్రి మాట కాదనలేక బ్యాంక్‌లో లోను తీసుకొని 'హన్నాకృప' ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభించాను. కుటుంబ పోషణ కొరకు ప్రెస్ పని చేస్తూ, ఒకవైపు లా కాలేజీకి వెళ్తూ, మరోవైపు నాన్నగారి ఆఫీసులో బుక్‌వర్క్‌లో సహాయం చేసేవాడిని. క్షణం తీరిక ఉండేది కాదు. ప్రింటింగ్ ప్రెస్ బ్యాంక్ లోను కట్టడం కోసం రేయింబగళ్ళు పని చేయాల్సి వచ్చేది. ఇల్లు గడవటానికి, ప్రెస్ వర్కర్‌కి జీతం ఇవ్వడానికి చిన్న చిన్న అప్పులు చేయాల్సి వచ్చేది. జీవితం మీద విరక్తి కలిగేది. ఎటైనా వెళ్ళిపోదామన్న ఆలోచన వచ్చేది. ఎక్కడో ఒకమూల దేవుని మీద నమ్మకం. కష్టాలు

పడటం కోసం దేవుడు మనిషిని సృష్టించలేదు కదా, పోషణ కొరకు పడుతున్న ఈ కష్టం దేవుని కొరకు పడితే, ఆయన పని చేస్తే దేవుడు పోషించడా అని ఆలోచిస్తుండే వాడిని.

ఆ సమయంలో మా మేనత్త కొడుకు ఎడిసన్ నాకు ప్రెస్ పనిలో సహాయపడేవాడు. నా ఆలోచనలన్నీ అతనితో పంచుకునేవాడిని. అప్పుడు ఎలాగైనా దేవుని పని ప్రారంభించాలన్న ఆలోచనతో కరపత్రాలు ముద్రించి పంచాలని నిర్ణయించుకున్నాను. 'కరపత్రాలకు ఆహ్వానము' అని ఒక పాంప్లెట్ ప్రింట్ చేసి అన్ని చర్చీల్లో పంచిపెట్టాము. దాని ఉద్దేశ్యం ఏంటంటే, ఎవరైనా దేవుని వాక్యము వ్రాసి మాకు పంపిస్తే, దానిని ఉచితంగా ముద్రించి పంచి పెట్టడం. చిరునామా ప్రెస్ పేరు పెడితే అది అడ్వర్టైజ్‌మెంట్ అవుతుందేమో, నేను చేసే దేవుని పని ద్వారా ఒక్క నయా పైసా ఆదాయం రాకూడదు అనే ఉద్దేశంతో 'బైబిల్ లిటరేచర్ మినిస్ట్రీ' పేరు మీద ఒక పోస్ట్‌బాక్స్ తీసుకొని, పని ప్రారంభించాము.

1997లో ఆఫ్‌సెట్ ప్రింటర్స్, కంప్యూటర్స్ వచ్చిన తర్వాత, లెటర్ ప్రెస్‌లు మూతపడ్డాయి. అందువల్ల నాకు బిజినెస్ లేక బ్యాంక్‌కి డబ్బులు కట్టలేకపోయాను. ఒకరోజు బ్యాంక్ నుండి ఒకతను వచ్చి ఒక పేపరు మీద సంతకం పెట్టడానికి బ్యాంక్‌కి రావాలని చెప్పాడు. ఎందుకా అని ఆరా తీస్తే, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సంతకం చేయించకపోతే ఆ పేపరు చెల్లకుండా పోతుంది. నేను బ్యాంకుకు కట్టవలసిన డబ్బు కట్టాల్సిన అవసరం ఉండదు. బ్యాంకు ఉద్యోగి నిర్లక్ష్యం వలన నాతో సంతకం పెట్టించుకోలేదు. ఇప్పుడు నేను సంతకం పెట్టకపోతే ఆ ఉద్యోగి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ విషయాన్ని నేను దేవుని కోణంలో నుండి ఆలోచిస్తున్నాను. ఇది దేవుడు ఇచ్చిన అవకాశమా? అని. అలా అయితే ఆ ఉద్యోగికి ఇబ్బంది రాకూడదు కదా. అలా ఇబ్బంది కలిగించే పని దేవుడు ఎందుకు చేస్తాడు? అనుకొని దేవుని మీద భారము వేసి సంతకం చేశాను. నేను సంతకం చేసిన మరుసటి రోజునే బ్యాంకు వాళ్ళు కోర్టుకు వేశారు. కొంతకాలం తర్వాత కోర్టు బ్యాంకు వాళ్ళకు అనుకూలంగా తీర్పు చెప్తూ 1,60,000 రూపాయలు నా దగ్గర వసూలు చేసుకోమని బ్యాంకు వాళ్ళకు అనుమతి ఇచ్చారు. నేను దేవుని మీద భారము వేసి బ్యాంకు ఉద్యోగికి ఎలాంటి సమస్య ఉండకూడదని సంతకం పెట్టినందుకు, బ్యాంకు వారి నుండి ఎలాంటి సమస్య రాకుండా దేవుడు వారిని ఆపాడు. ఈనాటి వరకు బ్యాంక్ వాళ్ళు నా వద్దకు రాలేదు. నేను ఆ కాగితం మీద సంతకం పెట్టకపోయినట్లయితే బ్యాంక్ వాళ్ళు అసలు కోర్టు వరకు కూడా వెళ్ళేవారు కాదు కానీ ఆ సంతకం పెట్టడం వలన నా జీవితంలో నిజాయితీగా జీవిస్తూ దేవుని మీద ఆధారపడితే మనం ఎవరికి దేనికి భయపడాల్సిన అవసరం లేదని అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను. ఈ అనుభవాలకి కారణమైన నా నిర్ణయాలు– కేవలం దేవుని గురించిన నా పరిశోధనాత్మక, పరిశీలనాత్మక ఆలోచన ధోరణి ఫలితం.

ఇప్పుడు ప్రెస్ నడవటం లేదు కాబట్టి ఒక కంప్యూటర్ కొనాలన్న ఆలోచన వచ్చింది. అప్పట్లో కంప్యూటర్ కొనాలంటే తక్కువలో తక్కువ పాతిక వేలు అవుతుంది. అంత డబ్బు నా దగ్గర లేదు. అయినా కూడా దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు కదా అని దేవుని మీద భారం వేసి, కంప్యూటర్ పెట్టుకోడానికి ఒక రూము సిద్ధం చేసుకొని, అందులో ఒక టేబుల్ వేశాను. ఒకరోజు మా బంధువు ఒకాయన నాకు ఫోన్ చేసి, 'కంప్యూటర్ కొనాలనుకుంటున్నావంట కదా! నా దగ్గర క్రొత్త కంప్యూటర్ ఉంది తీసుకుంటావా?' అని అడిగాడు. 'నా దగ్గర అంత డబ్బు లేదు' అని చెప్పాను. 'ఎంత ఉన్నాయి?' అని అడిగితే 'ఐదువేలు ఉన్నాయి' అని చెప్పాను. 'సరే, అవి ఇచ్చి తీసుకెళ్ళు, మిగిలిన డబ్బు తర్వాత ఇవ్వు' అన్నాడు. ఎంత ఆశ్చర్యం. నా ఆర్థిక స్తోమతకు మించిన కంప్యూటర్ నా పుట్టిన రోజు బహుమతిగా దేవుడు నాకు ఇచ్చాడు అను కున్నాను. అప్పటి నుండి మూడు నెలలపాటు కంప్యూటర్ ముందు కూర్చుని డి.టి.పి. నేర్చుకున్నాను. ఒంగోలులోని ఆఫ్‌సెట్ ప్రింటర్స్, స్క్రీన్ ప్రింటర్స్ వాళ్ళు డి.టి.పి. చేయించుకోడానికి నా దగ్గరకే వచ్చే వాళ్ళు.

దశమభాగము తీయడం కోసం ప్రతి పైసా లెక్క వ్రాసేవాడిని. ఉద్యోగమైతే జీతంలో పదవభాగం ఇస్తాము. కానీ వ్యాపారంలో లెక్కలు చూస్తే తప్ప మనకి ఎంత ఆదాయం వస్తుందో తెలియదు. ఒకరోజు లెక్క చూస్తే

సుమారు పదిహేనువేల రూపాయలు దశమభాగము ఇవ్వాల్సి వచ్చింది. వాటితో ఏదైనా దేవుని పని చేద్దామనుకున్నాను. పత్రిక నడిపించాలన్న ఉద్దేశ్యంతో 'నిత్యజీవజలము' అనే పేరుతో కలెక్టర్ ఆఫీసులో అప్లై చేశాను. పత్రిక నడిపించ డానికి డిల్లీ నుండి పర్మిషన్ వచ్చింది. 1999 ఏప్రిల్ నెల 15వ తేదీన ఆచార్య ఆరార్కే మూర్తిగారి చేతుల మీదుగా పత్రిక ప్రారంభించబడింది. పోస్టల్ కన్సెషన్ కోసం అప్లై చేయాలని తెలీక ప్రతి నెలా కేవలం స్టాంపులకే రెండు వేల రూపాయలు ఖర్చు చేసేవాడిని. దేవుడే పత్రిక నడించాలన్న ఉద్దేశంతో ఎవరినీ చందాలు అడిగేవాడిని కాదు. దేవుని పని చేయడానికి మనుష్యుల మీద ఆధారపడటం అవమా నంగా భావించేవాడిని. దేవుడు నడిపించని పని అది దేవుని పని ఎలా అవుతుంది? అందుకే డి.టి.పి. చేయడం ద్వారా వచ్చే డబ్బుతోనే పత్రిక నడిపించేవాడిని.

కొంతకాలం తర్వాత నా దగ్గర డి.టి.పి. చేయించుకొనే వారి సంఖ్య బాగా తగ్గిపోయింది. నా దగ్గర డిజైన్ చేయించు కోడానికి ఎవరు వచ్చినా, వారిని దేవుడే పంపించేవాడు అని అనుకొనేవాడిని. ఇప్పుడు ఎవరూ రాకపోయినా, దేవుడే పంపడం లేదనుకొనే స్థాయికి దేవుని మీద ఆధారపడ్డాను.

2002వ సంవత్సరం జూన్ నెలలో నేను చెన్నైలోని యూత్ విత్ ఏ మిషన్ అనే సంస్థలో డిసైపుల్‌షిప్ ట్రైనింగ్ స్కూల్‌కి వెళ్ళాల్సి వచ్చింది. వెళ్ళాల్సి వచ్చింది అని ఎందుకు అంటున్నానంటే, ఒకవేళ నేను నా పనిలో బిజీగా ఉండి ఉంటే నాకు ఆ ఆలోచన వచ్చేది కాదు. ఒకవేళ దేవుని చిత్తమేమో, అందుకేనేమో నా దగ్గర డిజైన్ చేయించుకో డానికి దేవుడు ఎవరినీ పంపలేదు అనిపించింది. అంతేకాక కుటుంబంతో చెన్నై వెళ్ళి ఆరునెలలు అక్కడ ఉండాలంటే చాలా డబ్బు ఖర్చు అవుతుంది. కేవలం ఫీజు పదివేలు కట్టాలి. అయినప్పటికీ ధైర్యం చేసి వెళ్ళాను. చెన్నైలో ఉన్న మా అంకుల్ ఇంటికి వెళ్ళాము. మేము వెళ్ళిన రోజు రాత్రి 'ఫీజు తెచ్చుకున్నావా?' అని అడిగాడు మా అంకుల్. 'లేదు' అని చెప్పాను. 'నా దగ్గర కూడా లేవు' అని చెప్పాడు ఆయన. ఆ రాత్రి నేను దేవుడు ఎందుకు నన్ను కుటుంబంతో ఇంత దూరం పంపించాడు? ఇది దేవుని చిత్తం కాదా అని ఆలోచించాను. కానీ ఏ నిర్ణయం తీసుకోలేకపోయాను మరుసటిరోజు అంకుల్ ఆఫీసు నుండి వస్తూ నాకు ప్రమోషన్ వచ్చింది, పదివేలు జీతం పెరిగింది, కాబట్టి నీకు ఫీజు కడతాను అన్నాడు. దేవుని కార్యాలు ఊహించడం అసాధ్యం. అప్పుడు అర్థమైంది దేవుని ప్రణాళికలో భాగం గానే నేను రావడం జరిగింది అని.

నేను చెన్నైలో డి.టి.యస్. కోర్సుకి వెళ్తున్నానని తెలిసి పత్రిక బాధ్యత నాన్న తీసుకున్నాడు. పత్రిక టైపు చేయడానికి నాతో పాటు కంప్యూటర్ తీసుకొని వెళ్ళాను. అయితే అక్కడ క్యాంపస్‌లో కంప్యూటర్ పెట్టుకోవడానికి అనుమతించలేదు. అందుకని శని, ఆదివారాల్లో అంకుల్ ఇంటికి వచ్చినప్పుడు పత్రిక టైపు చేసే వాడిని. నేను డి.టి.పి చేస్తానని తెలుసు కొన్న లీడర్లు వాళ్ళ బ్రోచర్స్ టైపు చేసివ్వమని అడిగారు. వాళ్ళ అవసరాన్నిబట్టి నా కంప్యూటర్ క్యాంపస్‌లోకి తెచ్చు కోడానికి అనుమతించారు. నేను స్కూల్ లీడర్ రూమ్‌లోనే కంప్యూటర్ పెట్టుకొని అక్కడున్న ఆరు నెలలు వాళ్ళందరి బ్రోచర్స్ పనితో పాటు పత్రిక కూడా టైపు చేసి ప్రింట్ తీసి నాన్నకి పోస్ట్‌లో పంపించేవాడిని. ఆ విధంగా నేను పత్రిక పని చేయడానికి అక్కడి రూల్స్‌కు భిన్నంగా చాలా అనుకూల మైన పరిస్థితులు దేవుడు కల్పించాడు. ఒక సంస్థ నియమా లకు భిన్నంగా నేను చేయదలచిన పత్రిక సేవకు అనుకూల మైన పరిస్థితి కలగడం నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగిం చింది. దేవుని దృష్టిలో నేనున్నందుకు సంతోషించాను.

స్కూల్ లీడర్ ముయ్‌వా నాతో చాలా క్లోజ్‌గా ఉండేవాడు. ఒంగోలుకి ఒక టీమ్ పంపించమని అడిగినప్పుడు. పంపి స్తాను కానీ, ఆ టీమ్‌లో నువ్వు ఉండవు, రూల్స్ ఒప్పుకోవు అన్నాడు. సరే, దేవునికి అసాధ్యమైనది ఏదీ ఉండదు కదా అనుకున్నాను. టీమ్స్ చేసే సమయంలో నన్ను తమిళనాడు టీమ్‌లో వేశారు. చెన్నై పరిసర ప్రాంతాల్లో నెల రోజుల పాటు అవుట్‌రీచ్ చేసే సమయంలో అక్కడి ప్రభుత్వం ఎవరూ ఎక్కడా బహిరంగంగా మతప్రచారం చేయకూడదని మత నిరోధక చట్టం చేసింది. అందుకని నా టీమ్‌ని నాతో పాటు ఒంగోలు పంపించారు. కేవలం నా కొరకే ఆ చట్టం ఆ సమయంలో వచ్చిందేమో అనుకున్నాను. నా విషయంలో దేవుడు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాడని నిర్ధారణకు వచ్చాను.

నెల రోజుల పాటు ఒంగోలు, కర్నూలు, నంద్యాల, విజయవాడ ప్రాంతాల్లో సేవ చేసి తిరిగి చెన్నై వెళ్ళాము. నేను అక్కడ ఉన్నప్పుడు క్లాసులు చెప్పడానికి గెస్ట్ లెక్చరర్స్ వచ్చేవారు. వారిలో కొంతమంది నన్ను ప్రత్యేకంగా పిలిచి, 'నువ్వు క్రాస్ రోడ్స్‌లో ఉన్నావు. దేవుడు నిన్ను గొప్పగా వాడుకుంటాడు' అని ప్రవచనం చెప్పేవాళ్ళు. నాకు అర్థ మయ్యేది కాదు. నా కోర్సు పూర్తయ్యాక ఒంగోలు వచ్చే శాము. ఇంటికి వచ్చాక, నేను చాలా అయోమయ పరి స్థితుల్లో ఉన్నాను. ఇప్పుడు నేను ఏం చేయాలి? నా డి.టి.పి. వర్క్ కొనసాగించాలా, ఏదైనా దేవుని పని చేయాలా? అని ఆలోచిస్తున్నాను. దేవుని పని చేయాలన్నా, ఏ పని చేయాలో తెలీదు. భార్యా, ముగ్గురు పిల్లల్ని పోషించాలి కదా అనే సంఘర్షణ నా హృదయంలో రోజురోజుకి ఎక్కువ అవు తుంది. ఇలానే ఆలోచిస్తూ ఉంటే జీవితం ముందుకు సాగదు. అందుకని నేను తెగించి, నా కుటుంబాన్ని బలి పీఠంపై ఉంచి దేవుని వైపు మొగ్గు చూపాను. 'దేవా, నేను ఈ లోక సంబంధమైన ఏ పనీ చేయను, నీ పని మాత్రమే చేస్తాను, నాకు పని ఇవ్వు' అని ప్రార్థించి దేవుని పని చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అప్పటి నుండి నేను దేవుడు నాకు ఏ పని ఇస్తాడా అని ఎదురుచూస్తున్నాను.

నేను కంప్యూటర్ కొన్న తర్వాత బైబిల్ మొత్తం టైపు చేసి, ఇంటర్నెట్‌లో ఉంచాలని చాలా ఆశ పడేవాడిని. అందుకని దేవుడు నాకు ఏదైనా పని ఇచ్చే వరకు ఖాళీగా ఉండకుండా రోజంతా కంప్యూటర్‌లో బైబిలు టైపు చేసే వాడిని. బైబిలు పూర్తిగా టైపు చేయడానికి ఎనిమిది నెలలు పట్టింది. 2003 నవంబరుకి బైబిలు టైపు చేయడం పూర్త య్యింది. అదే నెలలో మా అంకుల్ వచ్చి 'ఆపరేషన్ క్రిస్మస్ చైల్డ్' గిఫ్టబాక్సులు పంచాలి అని నాతో చెప్పాడు. అప్పటికి నాకు బయట ప్రపంచంతో ఎలాంటి సంబంధాలు లేవు. అందుకే మా అన్న సేవ చేసే మద్దిపాడు మండలంలో గిఫ్టు బాక్సులు పంచాలి అనుకున్నాము. 2004 జనవరిలో గిఫ్టు బాక్సులు వచ్చాక మద్దిపాడు మండలం, చుట్టుప్రక్కల గ్రామా ల్లోని పిల్లలకు గిఫ్టుబాక్సులు పంచాము. ఆ గిఫ్టుబాక్సులు పంచే క్రమంలో నాకు ఒక ఆలోచన వచ్చింది. అమెరికా దేశంలోని వ్యక్తులు, కుటుంబాలు త్యాగం చేసి, ఇతర దేశాల్లోని పిల్లల కోసం గిఫ్టుబాక్సులు పంపిస్తున్నారు కదా, ముక్కూముఖం తెలియని వారికి సహాయపడటమంటే అది దేవుని ప్రేమే కాబట్టి ఆ దేవుని ప్రేమని పిల్లలకు తెలియ జేయాలి అని అనిపించింది. అప్పటి నుండి ప్రతి ఆదివారం మద్దిపాడు మండలంలోని మల్లవరం అనే గ్రామంలో సండేస్కూలు నిర్వహించి వచ్చేవాడిని. ఒక గంట, రెండు గంటలు సమయం కేటాయించడం నాకు తృప్తి నివ్వలేదు. అందుకని ప్రక్కనే ఉన్న గుళ్ళాపల్లి అనే గ్రామంలో కూడా సండేస్కూలు నిర్వహించాను. అలా గ్రామాల సంఖ్య పెంచు కుంటూ ప్రతి ఆది వారం పది గ్రామాలలో సండేస్కూలు పెట్టేవాడిని. అప్పుడు నాకు బైక్ కూడా లేదు. నా స్నేహి తుడు తన బైక్ తీసుకొచ్చి సహాయపడేవాడు.

గిఫ్టబాక్సులు పంపే వాళ్ళు వాటిలో లెటర్స్ పెట్టేవారు. చాలామంది 'మేము గత కొన్ని సంవత్సరాలుగా గిఫ్టబాక్స్‌లు పంపిస్తున్నాము, మాకు ఎవరూ రిప్లై ఇవ్వడం లేదు, దయ చేసి గిఫ్టబాక్స్ అందుకున్నవారు మాకు లెటర్ వ్రాయండి' అని వ్రాయటం చూశాను. అందుకని వాళ్ళని సంతోషపెట్టా లని వారికి తిరిగి లెటర్స్ వ్రాసినప్పుడు వారు చాలా సంతోషించే వాళ్ళు. అంతేకాక వారిలో కొంతమంది మాకు కొంత డబ్బు, గిఫ్ట్స్ పంపించే వారు. నేను చేసే పరిచర్య కొరకు కాకుండా నా కుటుంబ అవసరాల కోసమే డబ్బు పంపించేవారు. ఇంట్లో నాకు అవసరమైన సామాన్లు ఫ్రిడ్జ్, టి.వి., వాషింగ్‌మిషన్, బైక్ అన్నీ కొనిచ్చారు. అయితే నాకెందుకో నేను దారి తప్పుతున్నానేమో, దేవుని మీద కాకుండా మనుష్యుల మీద ఆధారపడుతున్నానేమో అనిపిం చింది. ఒకామె అయితే మా కుటుంబం మొత్తాన్ని అమెరికా రమ్మని, అక్కడ వాళ్ళింట్లో ఉండొచ్చని, పిల్లల బాధ్యత అంతా వారే చూసుకుంటారని చెప్పి, పాస్‌పోర్ట్స్ అప్లై చేయడానికి డబ్బు కూడా పంపించారు. మామూలుగా అయితే అమెరికా నుండి వచ్చే డబ్బును ఆశీర్వాదంగా చెప్పుకునే వారిని నేను ఎరుగుదును కానీ 'దేవుని దాసులు సిరికి దాసులుగా ఉండరని, ధనాపేక్ష సమస్త కీడులకు మూలమనే' దేవుని వాక్యాల ఆధారంగా నేను బాగా ఆలోచించి డబ్బు సమకూరే కొద్దీ మనిషి మారిపోతాడని, దేవునికి దూరం అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉందనే

అభిప్రాయానికొచ్చాను. ఇది ఇలాగే కొనసాగితే విశ్వాసంలో నుండి తొలగిపోతానేమోనన్న భయంతో అమెరికా వాళ్ళతో కమ్యూనికేట్ చెయ్యడం మానేశాను. నా ఈ నిర్ణయం ఆర్థికంగా నాకు కొంత ఇబ్బంది కలిగించినా, నా తోటివారి దృష్టిలో నేను వెర్రి వానిగా అనిపించినా దేవునిపైనే భారం వేశాను. ఒకామె మాత్రం నేను వద్దన్నా కూడా నాకు సహాయం చేస్తానంది. 'నేను ఇప్పుడు ప్రతి నెలా దేవుని వైపు చూస్తున్నాను. మీరు డబ్బు పంపిస్తే, ప్రతి నెలా మీ వైపు చూడాలి కదా!' అని చెప్పినప్పుడు. 'అదంతా నాకు తెలియదు. దేవుడు నాకు చెప్పాడు. అందుకే నేను సహాయం చేయడానికి నిర్ణయించుకున్నాను' అని చెప్పింది. ఆమె ప్రతి నెలా 8,000 రూపాయలు (150 డాలర్లు) పంపించేది. అందులో నేను దశమభాగానికి ఇంకో ఐదుశాతం కలిపి మొత్తం 15 శాతం, దేవుని పని చేస్తున్న నా స్నేహితునికి పంపించేవాడిని. 2004 నుండి 2014లో ఆమె రిటైర్ అయ్యే వరకు ఒక్క నెల కూడా ఆపకుండా నాకు సహాయం చేసింది. ఒకసారి వాళ్ళు మూడు నెలలు టూర్ వెళ్తూ, మూడు నెలల డబ్బు ముందే పంపించింది. రిటైర్ అవ్వ డానికి ఆరు నెలల ముందు నుండే, ఆరు నెలల తర్వాత నేను రిటైర్ అవుతాను కాబట్టి తర్వాత నేను డబ్బు పంపలేను అని చెప్పింది. దేవుడు ఎంత నమ్మదగినవాడు. ఆయన మీద ఆధారపడిన బిడ్డలను ఎంతో అపురూపంగా చూసుకుం టాడని నా విషయంలో రుజువయ్యింది. దేవుడు నన్ను కూర్చోబెట్టి తిండిపెడుతున్నందుకు ఆయనకు కృతజ్ఞత కలిగి జీవించడం నా బాధ్యతగా అనుకుంటాను. ఆమె డబ్బులు పంపించడం ఆగిన వెంటనే దేవుడు పరిశుద్ధత అనే మాస పత్రిక పని చేతికి వచ్చింది 2020లో ఆ పత్రిక ఆగిపోయే సమయానికి సండేస్కూల్ గేమ్స్, మెటీరీయల్స్ తయారు చేయడం ప్రారంభించి కొనసాగిస్తున్నాను. దేవుని పని చేయాలి అని నేను నిర్ణయం తీసుకున్న క్షణం నుండి ఈనాటి వరకు దేవుడు ఎటువంటి కొరత లేకుండా పోషించుకుంటూ వచ్చాడు.

అన్నిటికంటే ముఖ్యంగా దేవుడు నా బిడ్డలను అత్యు న్నతంగా హెచ్చించాడు అనే చెప్పాలి. నా బిడ్డలను చిన్నప్పటి నుండి దేవునిలో పెంచడానికి ప్రాధాన్యత ఇచ్చాను. నాకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు. కుమారుడు హనోక్ చదువులో చురుకుగా ఉంటూ పదోతరగతిలో 564 మార్కులు సాధించాడు. యన్.ఐ.టి రూర్కెలాలో బిటెక్ చేసి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడ్డాడు. యం.బి.బి.యస్ చదివిన నా మేనకోడలు జోనిఅనోజ్ఞతో 2022లో వివాహం జరిగింది. పెద్దకుమార్తె హారిక బి.డి.యస్ పూర్తి చేసి ఉన్నత విద్య అభ్యసించాలనే ఆలోచనలో ఉంది. చిన్న కుమార్తె హనీక హైదరాబాద్ జె.యన్.టి.యు కాలేజీలో యం.టెక్ చదువుతుంది. నేను కష్టపడి సంపాదించినా నా బిడ్డలను ఇంతగా చదివించగలిగే వాడినో కాదో. నా పిల్లల భారం దేవుని మీద మోపినందుకు దేవుడు వారిని ఇంత ఉన్నతమైన స్థితిలోనికి తీసుకువచ్చాడు. కేవలం చదువు మాత్రమే కాక లోకంలో వారు మంచి నడవడిక కలిగి జీవించునట్లు దేవుడు వారి ప్రవర్తనను కాచి కాపాడాడు, కాపాడుతున్నాడు. అందుకు దేవునికి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. అయితే నా ముగ్గురు బిడ్డలు దేవుడు తమ కిచ్చిన తలాంతులను దేవుని పనికి ఉపయోగించాలని మనఃస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.

దేవుడు నాకు చేసిన మేలులు, దేవునితో నేను పొందిన ఈ అనుభవాలు మీ విశ్వాస జీవితాన్ని బలపరుస్తాయని ఆశిస్తూ నా కొరకు నా కుటుంబ ఆత్మీయవృద్ధి కొరకు ప్రార్థించాలని కోరుతూ...

**ఎడిటర్, ఇమ్మానియేల్ రాజేంద్ర**

**యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి ఆయన నామమును ప్రకటన చేయుడి. జనములలో ఆయన కార్యములను తెలియచేయుడి. కీర్తనలు 105:1**

మీ జీవితాలలో దేవుడు చేసిన మేలులను ఇతరులకు తెలియపరచుట ద్వారా దేవుని నామానికి మహిమ కలగడమే కాక వినినవారు విశ్వాసంలో బలపడుటకు మీ సాక్ష్యం ఉపయోగపడవచ్చు. కావున మీ అమూల్యమైన సాక్ష్యాలు మాతో పంచుకొనిన యెడలవాటిని సంతోషంగా పత్రికా ముఖంగా ప్రచురించుటకు మేము సిద్ధంగా ఉన్నాము. దేవుని నామ ప్రకటనలో మాతో పాటు మీరు పాలి భాగస్తులు కావాలని ఆశిస్తున్నాము.

# దేవుడిచ్చిన పరిచర్య

దేవుని కృపనుబట్టి సండేస్కూలు పరిచర్యలో ఏడు సం॥లలో సుమారు 150కి పైగా గ్రామాలలో సండేస్కూల్సు నిర్వహించడం జరిగింది. దేవుని పని చేయాలన్న తలంపుతో నాకు ఇష్టమైన పనిని ఎంచుకోకుండా 'దేవా, నాకు నీ పని చేయాలని ఉంది, నాకు పని ఇవ్వు' అని అడిగి, దేవుడు నాకు ఏ పని ఇస్తాడా? అని ఎదురు చూస్తున్నప్పుడు, ఒక సంవత్సరం తర్వాత సండేస్కూల్ నిర్వహించడానికి మార్గం వేశాడు. అంతకు ముందు పెద్దవారికైనా, పిల్లలకైనా బోధించిన అనుభవం నాకు లేదు. అయినప్పటికీ మనం దేవున్ని ఏదైనా అడిగినప్పుడు దేవుడు మనకి మంచివే దయచేస్తాడు అని నేను నమ్మాను. చిన్నబిడ్డల పరిచర్య చేయడానికి దేవుడు నాకు ఇచ్చిన భాగ్యమునుబట్టి దేవునికి కృతజ్ఞతలు తెలియ జేయుచున్నాను. దేవుడు నాకు ఇచ్చిన పనిని సమర్థవంతంగా, నిజాయితీగా చేయడానికి నేను నా శాయశక్తులా కృషి చేశాను.

ప్రతి ఆదివారము ఉదయాన్నే ఆరు గంటలకే నేను, నా సహచరుడు, మా లంచ్ ప్యాక్ చేసుకొని, బైక్ మీద ఇంటి నుండి బయలుదేరి, యాభై కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణం చేసి, ఆ దారిలో ఉన్న సుమారు పది గ్రామాలకు వెళ్ళి సండేస్కూల్సు నిర్వహించేవారము. అలా ప్రతి గ్రామంలో ఒక గంట లేదా గంటన్నర సమయం సండేస్కూల్ పెట్టి, ఇంటికి తిరిగి వచ్చేసరికి రాత్రి ఏడు లేదా ఎనిమిది అయ్యేది. సమయం వృధా కాకూడదని సాధ్యమైనంత వరకు ఏ గ్రామంలోనైనా చర్చిలో కానీ, సంఘకాపరి ఇంట్లో కానీ భోజనం చేయకుండా మేము తెచ్చుకున్న భోజనం దారిలో ఏ చెట్టు క్రిందనో కూర్చుని తిని బయలుదేరేవాళ్ళం. అలా మేము ఎంచుకున్న దారిలో ఉన్న పది గ్రామాలకు ఆరు నెలల పాటు వెళ్ళి సండేస్కూల్స్ నిర్వహించేవాళ్ళం. ఈ ఆరు నెలల్లో, ఆదివారములు, రెండవ శనివారములు, పిల్లలకు స్కూలుకు సెలవు ఇచ్చినప్పుడు ఖచ్చితంగా వెళ్తాము. ఎండైనా, వానైనా, చలైనా సరే, ఒక్క ఆదివారము కూడా ఆపకుండా వెళ్ళేవాళ్ళము. ఏ కారణం చేతనైనా సండేస్కూలు ఆగదు అన్న అభిప్రాయం పిల్లలలో కలిగించాలని మా ఉద్దేశ్యం. 'సృష్టిక్రమము నుండి మోషే వరకు' పాఠాలను సిద్ధం చేసుకొని, ఇరవై ఆరు వారాలలో (ఆరు నెలలు) పూర్తి చేస్తాము. ఈ ఆరునెలల్లో పిల్లలతో బైబిలును పూర్తిగా చదివించటానికి గట్టి ప్రయత్నం చేసేవాళ్ళం. 5 నుండి 10వ తరగతి చదివే అనేకమంది పిల్లలతో బైబిలును పూర్తిగా చదివించాము. రెండు వారములకు ఒకసారి మేము బోధించిన బైబిల్లోని కథలకు సంబంధించి పరీక్షలు పెట్టి, ఎక్కువ మార్కులు వచ్చిన వారికి బహుమతులు ఇస్తాము. పిల్లలకు దసరా, సంక్రాంతి పండుగలప్పుడు స్కూలుకు ఎక్కువ రోజులు సెలవులు వచ్చినప్పుడు, రోజుకి ఒక గ్రామంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ఉండి, సండేస్కూలు ఆసక్తిగా రావడానికి పిల్లలతో బైబిలు గేమ్స్ ఆడించడం, పరీక్షలు పెట్టడం, పాటలు నేర్పించడం చేస్తాము. మేము వెళ్ళినన్ని రోజులు పిల్లలు ఎంత ఆసక్తి చూపించేవారంటే, ఎప్పుడైనా అనుకోకుండా స్కూలుకి సెలవు వస్తే, ముందు రోజే మాకు ఫోన్ చేసి, 'సార్, రేపు మాకు సెలవు, మీరు వస్తారా?' అని అడిగేవారు. వారిని నిరుత్సాహపరచకుండా వారు పిలిచిందే తడవు, మాకు ఎన్ని పనులున్నా సరే, అన్నీ పక్కన పెట్టేసి వెళ్తాము. మేము వెళ్ళే దారిలో ఆరునెలలు పూర్తి అవ్వడానికి ముందుగానే ఇంకో దారిలో ఉండే పది గ్రామాలకు వెళ్ళి, అక్కడ సంఘకాపరులతో మాట్లాడి, వారి సంఘములలో సండేస్కూలు నిర్వహించడానికి వారిని ఒప్పించి, వారి అనుమతితో, ఇప్పుడు వెళ్తున్న దారిలో ఆరునెలలు పూర్తి అవ్వగానే సండేస్కూల్స్ ప్రారంభించే వాళ్ళము.

మాకు మేము పెట్టుకున్న నియమం ప్రకారం ఏ సంఘములో కూడా చందా తీసుకోలేదు. 'పిల్లలు కోసం ఇంత కష్టపడుతున్నారు, వారు వేసిన చందా మీరు తీసుకోండి, పెట్రోలు ఖర్చులకు వస్తాయి' అని పాస్టర్లు ఎంత బతిమాలినా కూడా ఒక్క పైసా కూడా తీసుకోలేదు. ఎందుకంటే మా ఖర్చుల కోసం కేవలం దేవుని మీద తప్ప

ఎవరి మీద ఆధారపడకూడదు అని నిర్ణయం తీసుకున్నాము. మా భోజనం మేము తెచ్చుకుంటాం కాబట్టి, మాకు అయ్యే ఖర్చు కేవలం బైకు పెట్రోలు మాత్రమే. సంఘకాపరి మీద ఏ మాత్రం భారం పడకుండా పిల్లలకు చాక్లెట్స్ లేదా బిస్కట్స్ మేమే కొని తీసుకెళ్తాం. అంతేకాక, దేవునికి ఇచ్చే విషయంలో పిల్లలను ప్రోత్సహించి వారితో ఎక్కువ చందా వేయించి, అవన్నీ సంఘకాపరికే ఇచ్చేవారము. దేవుడు మాకు ఇచ్చిన పనిని నిజాయితీగా చేయడం మాకు ధన్యతగా అనిపించేది.

ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో మేము వెళ్ళిన గ్రామాలలోని పిల్లలందరితో ఏదో ఒక గ్రామంలో మూడు రోజుల పాటు వి.బి.యస్. నిర్వహించేవాళ్ళము. సుమారు 200 మంది పైగా పిల్లలు వచ్చి, మూడు రోజులు అదే గ్రామంలో ఉండేవాళ్ళు. ప్రతి సంవత్సరం దేవుడు అద్భుతరీతిగా వి.బి.యస్.ను విజయవంతం చేసేవాడు. ఎందుకంటే మాకంటు ఒక సంఘము కానీ, ఒక సంస్థ కానీ లేకుండా కేవలం నేను వ్యక్తిగతంగా సండేస్కూలు పరిచర్య చేస్తూ, ఎలాంటి ఆర్థిక స్థోమత లేకుండా, కేవలం దేవుని మీద ఆధారపడి, దేవుని మీద విశ్వాసంతో నడిపిస్తు న్నాను. హృదయాలను పరిశీలించే దేవునికి మాత్రమే తెలుసు, దేవుడు నాకిచ్చిన పనిని నిజాయితీగా, పట్టుదలతో, భారముతో చేస్తున్నానని. అందుకే ఏ కొదువ లేకుండా వి.బి.యస్. లు నిర్వహణలో దేవుడే స్వయంగా పర్యవేక్షిస్తు న్నాడు అన్నట్లు జరిగాయి. 200 మందికి పైగా పిల్లలు ఉన్నప్పుడు వారితో ఎలాంటి సమస్య లేకుండా, భోజనము విషయంలో కానీ, ఏర్పాట్ల విషయంలో కానీ ఏ లోటు లేకుండా దేవుడు చేశాడు. మేము చేసిన మా పరిచర్య మొత్తం ధనముతో కాక, విశ్వాసముతో చేశాము. ధనముతో చేసే పరిచర్య, ధనము లేకపోతే ఆగిపోతుంది, విశ్వాసముతో చేసే పరిచర్యకు ధనము అవసరం లేదు కాబట్టి, అది నిరంతరం సాగిపోతూనే ఉంటుంది.

ఏడు సంవత్సరాలలో మేము కేవలం 150 గ్రామాలకు మాత్రమే వెళ్ళగలిగితే కనీసం 1000 గ్రామాలు వెళ్ళాలంటే మా జీవితకాలం సరిపోదు. అందుకని మండలాల వారిగా సండేస్కూల్స్ నిర్వహించాలన్న తలంపుతో ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహించడానికి ప్రయత్నించాము. కానీ ఎక్కడికి వెళ్ళినా, మా ప్రమేయం లేకుండా, వాళ్ళ సంఘములో వాళ్ళ పిల్లలకి సండేస్కూలు నిర్వహించుకోడానికి మా నుండి ధనము ఆశించారు. నయాపైసా ఆశించకుండా మేము ఎక్కడ నుండో వచ్చి వారి సండేస్కూలు అభివృద్ధికి సహకరిస్తామని చెప్తే వాళ్ళు సంతోషించకుండా మా నుండి ధనము ఆశించడాన్ని దేవుడు మెచ్చుకోడు.

కేవలం ఆదివారం మాత్రమే కాక ప్రతిరోజు దేవుని పనిలో సాగిపోవాలని ఎంతో ఆశపడుతున్నాము. దేశమంతా, రాష్ట్రమంతా మేము చేయలేకపోవచ్చు కానీ, కనీసం మా జిల్లాలో అయినా ప్రతి గ్రామంలో సండేస్కూలు నిర్వహించాలని నా ఆశ. ఈ మా పరిచర్య కొరకు ప్రార్థించండి. మా పరిచర్యలో మేమెదుర్కొన్న ముఖ్య కొరతయైన సండేస్కూల్ మెటీరియల్ మరియు గేమ్స్ ప్రిపేర్ చేస్తూ దేవుని చిత్తము కొరకు ఎదురు చూస్తున్నాము.

**చందాదారుల వివరములు**

1. అపో. ఎబినేజర్‌గారు (హైదరాబాద్)–1500 (నెలకు)
2. గంధం డేవిడ్ నీలకాంత్ (నెల్లూరు) –1000 (నెలకు)
3. మేరిసలోమి, సిరివెళ్ళ, కర్నూలుజిల్లా 5000/–
4. ముద్ద సామ్యేల్ విల్సన్ – 500 (ప్రతి నెల)
5. జి. స్టాలిన్ (కావలి)
6. పాస్టర్ కంచెర్ల ప్రభుదాస్ (గుంటూరు)
7. సుమతి చక్రవర్తి
8. దాసరి. మాధవరావు
9. వి. రత్నమ్మ, హైదరాబాద్ 350/–
10. జి. కళావతి, ఒంగోలు 350/–
11. వి. కస్తూరి, భీమవరం 500/–
12. జయ, గుంటూరు – 1500/–
13. కె. రజిని, నరసరావుపేట – 1000/–
14. శ్రీమతి శాంతాగ్రేస్, మచిలీపట్నం 500/–
15. శ్రీమతి కె. కల్పన, గోవా – 350/–
16. శ్రీ జి. వెంకటేశ్వర్లు, కొత్తపల్లి – 350/–
17. శ్రీమతి సి.హెచ్.స్వయంప్రభ, చిలకలూరిపేట – 350/–
18. కె. రాజేష్, రాజమండ్రి – 350/–
19. శ్రీమతి వై. సంధ్యారాణి, ఒంగోలు – 2000/–

# కొడవటికంటిగారి శ్రమ దినములు

2

నాన్నగారు మన మధ్య నుండి వెడలిపోయి రెండు నెలలు గడచినా ఆయన రచనల రూపంలో మన మధ్యలోనే ఉన్నాడు. ఆగష్టు 17వ తేది నాన్నగారి జన్మదినము సంధర్భంగా ఆయన రచించిన 'మిక్కిలి సాత్వికుడు' చివరి పుస్తకమును ఆయనకు అంకితమిస్తూ ఆవిష్కరించడం జరిగింది. నాన్నగారు నా మీద నమ్మకంతో నాకు అప్ప గించిన ఆయన రచనల బాధ్యతను నెరవేర్చే క్రమంలో, ఆయన చివరిగా నన్ను అభ్యర్థించిన మేరకు 'అపొస్తులుడు, 'బర్నబా', 'తిమోతి' పుస్తకములు కలిపి ఒకే పుస్తకముగా ముద్రించి ఆయన జన్మదినము రోజునే ఆవిష్కరింప చేశాను. పుస్తక ఆవిష్కరణకు విచ్చేసిన ప్రతిఒక్కరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. నాన్నగారు ఈ భూమి మీద లేకపోయి నప్పటికీ దేవుడు ఆయనను ప్రేమించడం మానలేదు. నాన్నగారు చనిపోయిన విషయం తెలిసినవారు అనేకమంది నాకు ఫోన్ చేసి వారి సంతాపాన్ని తెలియ జేశారు. నాన్న హాస్పిటల్లో ఉండగా ఆయనను ప్రేమించే పాఠకులు, అభిమానులు చాలా దూరం ప్రయాణం చేసి ఆయనను చూడటానికి వచ్చారు.

పోయిన సంవత్సరం నాన్నగారు మా దగ్గరకు వచ్చిన తర్వాత, ఆయన కోసం చాలామంది వచ్చేవారు. వాళ్ళు నాన్నగారి మీద చూపించిన ప్రేమ, ఆదరణ చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. ఒకసారి విజయవాడ నుండి హేమలత అనే సహోదరి నాన్నని చూడటానికి వచ్చారు. గతంలో ఎంతో చలాకీగా ఉండే నాన్నని చూచిన ఆమె, ఇప్పుడు ఆయన వాకర్‌తో నడవటం చూసి చాలా బాధ పడింది. ఆమె తన కారులో ఎక్కించుకొని ఆసుపత్రికి తీసు కెళ్ళింది. నరసరావుపేట నుండి సాల్మన్‌రాజుగారు పలు మార్లు నాన్నగారిని చూడటానికి వచ్చేవారు. అంతేకాక నాన్నగారికి ఆర్థిక సహాయం అందించేవారు. వారికి నా కృతజ్ఞతలు. నాన్నగారిలోని మంచితనం ఆయనకు ఎంతో మంది ఆప్తులను దగ్గర చేసింది. కానీ, 40 సం॥లు ఆయన సొమ్ము తిన్నవాళ్ళు మాత్రం ఆయనను శారీరకంగా, మానసికంగా హింసించారు. డబ్బు కోసం, ఆస్తికోసం ఆయనను టార్చర్ పెట్టారు. అది ఆయన సహించలేక మానసికంగా కృంగిపోయాడు. వాళ్ళు ఆయనను ఎంతగా బాధించారో ఆయన చెప్తుంటే మాకు చాలా బాధవేసేది. ఇంతకాలం మమ్మల్ని పోషించి, సమాజంలో మాకు ఒక గుర్తింపు వచ్చేలా చేశాడు కదా అనే కృతజ్ఞత లేకుండా, నాన్నగారిని కొట్టడం, తిట్టడం మానవత్వం కాదు. దేవుని దగ్గర నుండి వచ్చే శిక్షను వారు తప్పించుకోలేరు. కొంత మంది వారి వ్యక్తిగత లబ్ది కోసమో, నాన్న మీద కోపంతోనే వారికి సపోర్ట్ చేస్తున్నారంటే వారి పాపములో భాగస్వామ్యుల వుతున్నారు.

నాన్నగారి సాక్ష్యములో – ఆయన యేసుప్రభువుని చూసినట్లు 'జానెట్' అనే అమెరికా దేశస్తురాలితో సాక్ష్యము చెప్పించాడు దేవుడు. ఆమె నాన్నగారి కాళ్ళు కడిగింది. కానీ ఇంట్లో ఆయన చేరదీసిన కుటుంబ సభ్యులు ఆయనను అవమానపరిచారు. దైవజనుడు అన్న భయం లేకుండా నడవలేని, మాట్లాడలేని స్థితిలో ఉన్న నాన్న మీద చేయి చేసుకోవడం దారుణం. నాన్నగారి పెన్షన్ మొత్తం ఇవ్వ నందుకు రాత్రి సమయంలో బైటికి పంపించినవారు, ఆయన త్వరగా చనిపోతే పెన్షన్ వాళ్ళకి వస్తుందనే దురాశతో, దురుద్దేశంతో ఆయన మానసికంగా కృంగి పోయేలా చేశారు. ఆ బాధ భరించలేకనే ఆత్మహత్య చేసు కోవాలి అన్న నిర్ణయానికి వచ్చాకనే నాన్న మా దగ్గరకు వచ్చాడు. వాళ్ళు నాన్నని నిజంగా ప్రేమగా చూసుకుంటే 40 సం॥లు వాళ్ళతో ఉన్న ఆయనకు మా దగ్గరకు రావాల్సిన అవసరమేముంటుంది? హృదయాలను పరిశీలించే దేవునికి ఎవరి హృదయం ఏంటో తెలుసు. ఎవరి క్రియలనుబట్టి దేవుడు వారికి ప్రతిఫలం ఇస్తాడు. 'అహంకార దృష్టిగల వారిని గర్వించిన హృదయము గలవారిని నేను సహింపను' (కీర్తనలు 101:5) అని వ్రాయబడిన ప్రకారం దేవుడు ఎవ్వరినీ వదిలిపెట్టడు. శిక్ష రావడం ఆలస్యమవ్వచ్చేమోగాని శిక్ష నుండి మాత్రం తప్పించుకోలేరు.

# హెచ్చించుకొనవద్దు

హెచ్చించుకోవడమనేది ఈ లోకసంబంధమైనది. అందుకే ప్రధానదూత (లూసీఫర్) గర్వించి, తనను తాను హెచ్చించు కున్నప్పుడు దేవుడు ఆ దూతను భూమి మీదకు నెట్టివేశాడు. తనను తాను హెచ్చించుకోవడమనేది గర్వములో నుండి పుడుతుంది. ఈ గర్వమనేది హృదయంలో ఉంటుంది. మనుష్యులకి మనం పైకి చాలా మృదు స్వభావిలా కనిపించినా హృదయంలో ఉన్న గర్వము దేవునికే తెలుస్తుంది. బైబిల్లో మనం చూచినట్లయితే రాజైన హిజ్కియా దేవుని దృష్టికి యథార్థముగా ఉన్నట్లు 2దిన. 29:2లో ఉంది. అదే హిజ్కియా గురించి 32:25లో 'అయితే హిజ్కియా మనస్సున గర్వించి తనకు చేయబడిన మేలుకు తగినట్లుగా ప్రవర్తింపనందున' అని వ్రాయబడి వుంది. ఒకప్పుడు యథార్థహృదయం కలిగిన హిజ్కియా దేవునియందు అవిధేయత చూపడానికి కారణం అతడు తన హృదయమునందు గర్వించడం. అలాగే 2దిన. 26వ అధ్యాయంలో రాజైన ఉజ్జియా గురించి కూడా అలాగే వ్రాయబడింది. అతను ఏల నారంభించినప్పుడు దేవుని దృష్టికి యథార్థంగా ప్రవర్తించాడని, అయితే అతడు స్థిరపడిన తరువాత అతడు మనస్సున గర్వించి చెడిపోయాడని చూడగలం. మనుష్యులు తమ హృదయ మందు గర్వించి, తమ్మును తాము హెచ్చించుకొని దేవునికి దూరమవ్వడానికి కారణం వారు స్థిరపడటమే. కావలసినంత ధనము, ఆస్తిపాస్తులు, హోదా, జ్ఞానము, అందం ఇవన్నీ మనుష్యులు గర్వించడానికి కారణాలు అవుతున్నాయి. తద్వారా వారు తమ్మును హెచ్చించుకుంటుంటారు. మనకు ఒక హోదా, ధనము, స్థిరత్వం రానంత వరకు దేవునియందు భయభక్తులు కలిగి ఉంటాయి. ఎప్పుడైతే ఇవన్నీ సమకూరతాయో, అప్పుడు ఇంక దేవునితో అవసరం లేనంతగా తమ్మును తాము హెచ్చించుకుంటారు. ఒకప్పుడు దేవునియందు భయభక్తులు కలిగి ఉండటానికి కారణం ఇవన్నీ లేకపోవడమే. అంటే ఎప్పుడైతే మనుష్యులు ఇవన్నీ సంపాదించుకొని స్థిరపడినట్లు భావిస్తారో అప్పుడు వారి హృదయములో 'గర్వము పుడుతుంది. వారిని ఎంత హెచ్చించుకుంటారో, వారిని పడవేసినప్పుడు అంత ఎక్కువ దెబ్బ తగులుతుంది. మనకు తెలియకుండానే మనం మన హృదయ గర్వముచేత మోసపోతుంటాము. 'అత్యున్నతమైన పర్వతముల మీద ఆసీనుడవైయుండి కొండ సందులలో నివసించు వాడా, నన్ను క్రిందికి పడద్రోయగల వాడెవడని అనుకొనువాడా, నీ హృదయపు గర్వము చేత నీవు మోసపోతివి' (ఓబద్యా 1:3). ఈ హెచ్చించుకోవడం, తగ్గించుకోవడమనేది మనుష్యుల మధ్య జరిగే ప్రక్రియ మాత్రమే. మనుష్యుల ముందు తన్ను తాను హెచ్చించుకొను వారు దేవునిచేత తగ్గింపబడతారు. తన్ను తాను తగ్గించుకొను వారు దేవునిచేత హెచ్చింపబడతారు. వాక్యానుసారమైన జీవితం జీవించే వారి హృదయంలో గర్వము ఉండదు కాబట్టి వారు తమ్మును తాము తగ్గించుకొని ఉంటారు. కాబట్టి మనం హృదయంలో గర్వించి, మనల్ని హెచ్చించుకోకుండా తగ్గించుకొని జీవించునట్లు మన హృదయంలో వాక్యము ఉంచుకుందాము. దేవుని ముందు హెచ్చించుకోకుండా తగ్గించుకొని జీవించడానికి నీవు సిద్ధమా?



**ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్**

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

# దేవుని దృష్టికి అసహ్యమైనది

ప్రతి మనిషి తాను మనుష్యుల ఎదుట గొప్పగా ఉండాలని, తాను చేసే ప్రతి పని మనుష్యులను దృష్టిలో పెట్టుకొని చేస్తాడు. మనుష్యులు తనను నీతిమంతుడుగా గుర్తించాలని, తనను ఏ విషయంలో కూడా వేలెత్తి చూపకూడదని ఎంతగానో తపించిపోతాడు. తాను ఎంత దుర్మార్గుడైనప్పటికీ, తనకు ఎన్ని చెడ్డతలంపులు వచ్చినప్పటికీ మనుష్యులు తనను చెడ్డ వానిగా చూడకూడదు అన్న ఉద్దేశ్యంతోనో, కేవలం మనుష్యులను దృష్టిలో పెట్టుకొనే ఆ చెడు తలంపులను అమలు చేయడు. తాను చేసే మంచి పనులు కూడా మనుష్యులను దృష్టిలో పెట్టుకొనే చేస్తాడు. తాను చనిపోయే వరకు కూడా మనుష్యులకు ఇష్టమైన రీతిలోనే జీవిస్తాడు తప్ప దేవున్ని దృష్టిలో పెట్టుకొని జీవించడు. చివరకు తాను చేసే దేవుని పని కూడా మనుష్యులను దృష్టిలో పెట్టుకొనే చేస్తాడు. అయితే ఇలాంటి వారిని దేవుడు అసహ్యించుకుంటాడు. 'ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములు వెళ్ళగొట్టలేదా? నీ నామమున అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు –నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును' (మత్తయి 7:22, 23). మనం వేటినైతే దేవుని పనులుగా భావిస్తామో అంటే ప్రవచించటం, దయ్యములను వెళ్ళగొట్టటం, అద్భుత కార్యములను చెయ్యడంలాంటి పనులను చేసే వారిని మనం ఎంతో ఘనపరుస్తాము, గౌరవిస్తాము. అయితే దేవుడు మాత్రం వారిని తాను ఎరుగనని చెప్పటం, వారిని అక్రమకారులని పిలవడం ద్వారా దేవుడు వారిని అసహ్యించుకుంటున్నట్లు చూడగలము. ఎందుకంటే వారు చేసే పనులు ఎదుటి వారిచే ఘనపరచబడాలని, గౌరవించబడాలని కోరుకుంటారు. దేవున్ని అడ్డం పెట్టుకొని, దేవుని పేరు వాడుకొని ఆస్తులు సంపాదించుకుంటూ బిల్డింగులు కట్టించుకుంటూ, కార్లు కొనుక్కుంటూ, బ్యాంకులో డబ్బులు దాచుకుంటున్న వారు పాస్టర్లు అయినా, సువార్తికులైనా దేవుడు వారిని అంగీకరిస్తాడా? వారు చేసే పనులన్నీ కేవలం మనుష్యులను దృష్టిలో పెట్టుకొనే చేస్తున్నారని వారి హృదయములను పరిశీలించే దేవునికి తెలుసు కాబట్టే వారిని ఎరుగనని చెప్తున్నాడు. మనుష్యుల ముందు ఘనత కోసం కాకపోతే ఖరీదైనవి సంపాదించుకోవాల్సిన అవసరం ఏముంటుంది? ఈ లోకాశలకు, లోకభోగాలకు దూరంగా ఉండండి అని చెప్పాల్సిన వారే ఈ లోకభోగాలు కోరుకుంటే దేవుడు అసహ్యించుకోడా? మనుష్యుల ముందు ఘనత కోరుకొనే వారు ఎవరైనా సరే వారు దేవుని పట్ల చూపించే భక్తి అంతా నటన అని దేవునికి తెలుసు కాబట్టే దేవుడు వారిని అసహ్యించుకుంటాడు. మనుష్యులను మోసం చేయగలరేమో కానీ, దేవుని మోసం చేయగలరా? 'పాతాళమును అగాధ కూపమును యెహోవాకు కనబడుచున్నవి నరుల హృదయములు మరి తేటగా కనబడును గదా?' (సామెతలు 15:11). అలాగే దేవుడు మన హృదయాలను కూడా పరిశీలిస్తుంటాడని గుర్తుపెట్టుకొని మన జీవితకాలమంతా దేవుని కొరకు జీవిస్తూ దేవుని నుండి మెప్పు పొందాలనుకోవాలే తప్ప మనుష్యుల నుండి మెప్పు ఆశించకూడదు.




## హృదయపూర్వక కృతజ్ఞతలు

తేది 17-08-2023న **కొడవటికంటి సామ్యేల్ రాజేంద్రగారి** జన్మదినము సందర్భంగా జరిగిన **'హన్నాకృప' 24వ వార్షికోత్సవమునకు** హాజరై మమ్ములను ఆదరించిన 'హన్నాకృప పాఠకులకు, కొడవటికంటిగారి అభిమానులకు, బంధువులకు, స్నేహితులకు మా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను.

**–ఎడిటర్, ఇమ్మానుయేలు రాజేంద్ర**

# కృపాదానం

ఏప్రిల్ నెల మొదటి వారంలో (పి.యు.సి.) ప్రీ యూనివర్సిటి కోర్సు వారిచే పరీక్షలు మొదలవుతాయి. అయితే శ్యామ్‌కు కాలేజి వారు హాలు టిక్కెట్టు ఇవ్వలేదు.

సోమవారం పరీక్షలు మొదలవుతాయి. కృపాదానం గారు డబ్బు కట్టలేదు. పైగా నాగార్జునసాగర్ దగ్గరలో ప్రార్థన కూటాలు జరుపుతూ తన కుమారునికి ఒక కార్డు వ్రాశాడు. నీవు ఈ ఉదయం (శనివారం) ప్రిన్సిపాల్‌ను కలుసుకో, నీకు హాల్‌టికెట్ ఇస్తాడు. నీ హాల్‌టికెట్టు ప్రిన్సిపాల్‌గారి బల్లమీద నేను ప్రార్థనలో చూశాను అని వ్రాశాడు.

శనివారం కాలేజి హాస్టల్ కేరిహాలులో ఉన్న శ్యామ్‌కి కృపాదానం పోస్టు కార్డు అందింది.

ప్రిన్సిపాల్ టి.యస్.పాలస్ గారు అఖండుడు. చాలా ఖచ్చితమైన వ్యక్తి. ఎవరూ కూడా ఆయన ఎదురుగా నడవరు. అందువలన శ్యామ్ తన తండ్రి ఉత్తరం వ్రాసినప్పటికి ప్రిన్సిపాల్‌గారిని కలుసుకోవడానికి ధైర్యం చేయలేదు. కార్డు జేబులో పెట్టుకొని ఆదివారం రాత్రి 12 గంటల నుండి పరీక్షకు చదువుకుంటున్నాడు శ్యామ్.

ప్రార్థనా కూటములు ముగించుకొని ఆదివారం రాత్రి లారీలో ప్రయాణం చేసి  తెల్లవారు జామున 5గంటలకు గుంటూరు ఎ.సి. కాలేజికి వచ్చాడు కృపాదానం.

హాలు టిక్కెట్ తీసుకున్నావా? అని అడిగాడు కృపాదానం.

ప్రిన్సిపాల్ కోపిష్టి, డబ్బు మొత్తం కట్టందే ఇవ్వడు. అందుకే ప్రిన్సిపాల్ వద్దకు వెళ్ళలేదు అన్నాడు శ్యామ్.

కాని, నీ హాలు టిక్కెట్టు ప్రిన్సిపాల్ పట్టుకొని నీ పేరు పిలవటం నేను ప్రార్థనలో చూశాను అన్నాడు. నీ హాల్‌టికెట్టు ప్రిన్సిపాల్ బల్లమీద ఉన్నది. నీవు వెళ్తే ఇచ్చేవాడు అన్నాడు కృపాదానం.

సోమవారం ఉదయం 7.30 గంటలకు కుమారునితో కాలేజికి వెళ్ళాడు. హాలు టిక్కెట్ ఆలస్యంగా తీసుకుంటున్న విద్యార్థుల వరుస చాలా పెద్దగా ఉన్నది. వాళ్ళందరు ఆలస్యంగా డబ్బు కట్టి రశీదు ప్రిన్సిపాల్‌కు చూపించి హాలు టిక్కెట్ తీసుకొంటున్నారు.

కృపాదానం తన కుమారునికి ఫీజు కట్టకుండా హాలు టిక్కెట్టు కొరకు వచ్చాడు కనుక లైనులో వెళ్ళకుండా దూరంగా కుమారునితో కలిసి నిలుచున్నాడు. అందరూ అయిపోయిన తర్వాత అటెండరు సామ్యేల్ రాజేంద్ర, సామ్యేల్ రాజేంద్ర అని పిలిచాడు.

కుమారునితో లోనికి వెళ్ళాడు కృపాదానం. ప్రిన్సిపాల్ కోపంగా చూస్తూ శనివారం సాయంకాలం కూడా నీ పేరు చాలాసార్లు పిలిచాను. ఎందుకు లేటుగా వచ్చావు  అని అడిగాడు ప్రిన్సిపాల్.  నేను కాలేజికి బాకీ ఉన్నాను, ఫీజు కట్టలేదు అన్నాడు శ్యామ్

డబ్బు కట్టకపోతే నీ హాలుటిక్కెట్ బల్లమీదకు ఎలా వచ్చింది? అని సంబంధిత గుమస్తాను పిలిపించాడు.

ఈ అబ్బాయి అరియర్సు చెల్లించకపోతే హాల్ టిక్కెట్ నా బల్లమీద ఎందుకు పెట్టావు? ఇతను శనివారం వస్తే హాల్‌టికెట్ ఇచ్చి ఉండేవాడిని కదా! ఇప్పుడు నీ జీతంలో ఆ డబ్బులు కట్ చేస్తాను అని కోప్పడ్డాడు.

గుమస్తా భయపడి – స్కాలర్‌షిప్ వచ్చిందేమో సార్ అన్నాడు. చూసి చెప్పు అన్నాడు ప్రిన్సిపాల్.

అతను లోపలికి వెళ్ళి, సంబంధిత ఫైల్‌ను పరిశీలించి చూచి వచ్చి స్కాలర్‌షిప్ రాలేదు సార్ అని తలవంచు కున్నాడు.

ప్రిన్సిపాల్ అగ్గి మీద గుగ్గిలం అయ్యాడు. అంతలో కృపాదానంగారు కలుగజేసుకొని నేను త్వరలో ఫీజు చెల్లిస్తాను సార్ అన్నాడు.

మీరెవరు? అన్నాడు ప్రిన్సిపాల్.

ఈ స్టూడెంటు ఫాదర్‌ని అన్నాడు కృపాదానం.

ఏమి చేస్తారు? అన్నాడు ప్రిన్సిపాల్.

ఇవాంజిలిస్ట్‌ని సార్ అన్నాడు.

ఏ మిషన్‌లో అన్నాడు ప్రిన్సిపాల్

విశ్వాసం మీదనే అన్నాడు కృపాదానం.

అయితే ఇప్పుడు డబ్బులు కడతారా? అన్నాడు ప్రిన్సిపల్.

రెండు మూడు రోజుల్లో అంటే ఆఖరి పరీక్షకు మందే ఫీజు కట్టేస్తాను సార్ అన్నాడు కృపాదానం.

ప్రిన్సిపాల్ గుమస్తాను గద్దించి, కృపాదానం పైపు చూస్తు గుమస్తా పొరపాటు వలన మీ అబ్బాయి పరీక్షకు వెళ్తున్నాడు అని హాలుటిక్కెట్ ఇచ్చాడు.

హాల్‌టికెట్ ఇచ్చినప్పటికి, పరీక్షా సమయం దాటి అరగంట అవ్వడంతో పరీక్షహాలులో రానివ్వలేదు. మళ్ళీ ప్రిన్సిపాల్‌గారి దగ్గరకు వచ్చి రిపోర్టు చేస్తే పరీక్ష రాయడానికి అనుమతించారు.

పరీక్ష వ్రాసి బయటకు వస్తున్న శ్యామ్‌ను గుమస్తా పిలిచి, చూడబ్బాయి! కె.సామ్యేలు హయ్యర్‌హాలు అని స్కాలర్‌షిప్ వచ్చింది కాని హయ్యర్ హాలులో సామ్యేలు అని ఎవరూ లేరు. నువ్వు డి.పి.ఐ.కి ఒక అప్లికేషన్ రాసి ఇవ్వు. హయ్యర్ హాలు స్కాలర్‌షిప్‌ని నీ పేరు మీద, అంటే కె.సామ్యేలు కేరి హాలుగా మార్చుమని రాసివ్వు అన్నాడు. అలానే అప్లికేషన్ వ్రాసి గుమస్తాగారికి ఇచ్చి వచ్చాడు శ్యామ్.

కృపాదానంగారు తన కుమారునితో కలిసి కాలేజి హాస్టల్ గేటు వద్ద ప్రార్థన చేసి నువ్వు పాస్ అయ్యావయ్యా. ప్రార్థనలో పెద్ద అక్షరాలతో పాస్ అని ఇంగ్లీషు అక్షరాలలో చూశాను అన్నాడు. ఒంగోలు నుండి కాలేజి చదువు కోసం గుంటూరు వెళ్ళిన 23 మందిలో కృపాదానం కుమారుడు ఒక్కడే పరీక్ష ఉత్తీర్ణుడైనాడు.

ఆడమ్స్ దొర ఎంతో వ్యయ ప్రయాసలతో సహాయం చేసిన ఒంగోలు వారికి ఎవరికి కూడా ఆ సంవత్సరం స్కాలర్ షిప్స్ రాలేదు. ఒక్క నాకు తప్ప. రెండు నెలలు తర్వాత కాలేజిలో స్కాలర్‌షిప్ తీసుకున్నాను.

నిజానికి శనివారం కృపాదాన గారి ఉత్తరం అంది నపుడే నేను ప్రిన్సిపాల్ గారిని కలిసి ఉంటే హాల్‌టికెట్ నా చేతికి వచ్చి ఉండేది. దేవుని కార్యాలు ఆశ్చర్యకరములు. కృపాదానంగారు అబద్ధపు సంతకం పెట్టుటకు అంగీకరించి ఉంటే వారి కొడుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్షలు వ్రాసే వాడేమో కానీ, ఆయన జీవితంలో ఇటువంటి దేవుని కార్యాన్ని చూసి ఉండేవారు కాదు. ఆ అనుభవం చదువరుల విశ్వాస జీవితానికి ఉపయోగపడేది కాదు.

కష్టమైనా ఇబ్బందులను సహించి ప్రతి చిన్న విషయంలోను మన ప్రవర్తన దేవునికి ఆమోదయోగ్యమై నదిగా ఉంటే ఇటువంటి దేవుని కార్యాలను ప్రతి ఒక్కరు వారి వారి జీవితాలలో అనుభవించవచ్చును.

కృపాదానం పెద్దకుమారుడు శ్యామ్ గుంటూరు ఎ.సి. కాలేజిలో పి.యు.సి. పాసయ్యాడు. కాని ఒంగోలు కాలేజిలో చేర్చటానికి డబ్బులు లేవు. ప్రభువా మేము నీ సేవ చేస్తున్నం దున కుమారుడిని చదివించలేకపోయామని జనులు అను కోకుండా డిగ్రీ చదివించు అని భార్యభర్తలిద్దరు ప్రార్థించటం మొదలుపెట్టారు.

ఒకరోజు కుమారునికి కలలో గుంటూరు ఎ.సి. కాలేజిలో స్కాలర్‌షిప్ వచ్చినట్లుగా కల వచ్చింది. ఆ సంగతి తండ్రి కృపాదానంతో చెప్పాడు శ్యామ్. అది విని ఏ మాత్రం ఆశ్చర్యపోకుండా మరి గుంటూరు వెళ్ళి వస్తావా అన్నారు కృపాదానం. మరి రైలు చార్జి ఎలా అన్నాడు శ్యామ్.

సరిగ్గా అదే సమయానికి శ్యామ్ స్నేహితుడు, లెక్కల మాస్టారుగారి కుమారుడైన గుఱ్ఱం ఆశీర్వాదం వచ్చి "శ్యామ్ నీ దగ్గర ఉన్న టెక్స్టుబుక్ నాకు కావాలి ఇస్తావా?" అన్నాడు. శ్యామ్ తన దగ్గరున్న బుక్ ఇచ్చాడు. ఆశీర్వాదం తన దగ్గరున్న మూడు రూపాయలు శ్యామ్‌కి ఇచ్చి వెళ్ళాడు. గుంటూరుకు ప్యాసింజర్ టిక్కెట్టు సరిగ్గా మూడు రూపా యలు. దేవుడే రైలు ప్రయాణానికి చార్జీ పంపినట్టు అనుకు న్నాడు కృపాదానం. **(సశేషం)**


**దయచేసి పత్రిక కొరకు మీరు పంపించే చందా మనియార్డర్ ద్వారా పంపదలుచుకుంటే ఈ క్రింద అడ్రసుకు పంపగలరు.**

**కె. ఇమ్మానియేల్ రాజేంద్ర,**

**ఎడిటర్, హన్నాకృప ఆధ్యాత్మిక మాసపత్రిక**

**6వ లైను, క్లౌపేట, ఒంగోలు-523001**

**ప్రకాశం జిల్లా, ఫోన్: 9440217726**

స్త్రీల విభాగం

# షూనేమీయురాలు

హన్నాకృప పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామంలో శుభాభివందనాలు. పరిశుద్ధ గ్రంథములో నమోదు చేయ బడిన స్త్రీల జీవితాలను ధ్యానించుట తద్వారా మన జీవితా లను సరిచేసుకొనుటకు దేవుడు మనకు అనుగ్రహించు ఒక అవకాశం అని గుర్తించి పత్రికను చదవవలసిందిగా మనవి. పరిశుద్ధ గ్రంథములో కొందరి స్త్రీల పేర్లు పలుక రింపబడలేదు. ఉదాహరణకు రాజుల గ్రంథంలో చెప్పబడిన షూనేము పట్టణవాసియైన, ఘనురాలైన స్త్రీ పేరు చెప్ప బడలేదు.

షూనేము పట్టణము కీషోను వాగునకు దక్షిణముగాను, తాబోరు కొండ దిగువలో ఉండి ఇశ్రాయేలీయులలో ఇశ్శాఖారు గోత్రీకులకు సంక్రమించిన పట్టణము.

ఎలీషా తన సేవలో అనేక పట్టణములు, గ్రామములు దర్శించేవాడు. ఆయన కర్మేలు కొండమీద ఉన్న గుహలలో ఒకదానిలో అప్పుడప్పుడు నివాసము చేయుచుండెడివాడు. ఆయన ఒకసారి షూనేము పట్టణమునకు వచ్చినపుడు ఈమె భోజనమునకు రమ్మని బలవంతము చేసెను గనుక ఎలీషా ఆ మార్గమున వచ్చునప్పుడెల్లా ఆమె ఇంట భోజనం చేయుచూ వచ్చెను. ఘనురాలు అంటే ఒక యూదా గ్రంథములో 'పాపమునకు భయపడు స్త్రీ' అనియు మరియొక చోట 'దైవభక్తిలో ప్రఖ్యాతి చెందినది' అని వ్రాయబడియున్నది. ఆమె తన భర్తతో మన యొద్దకు వచ్చుచూ, పోవుచున్నవాడు భక్తిగల దైవజనుడని నేనెరుగు దును. కావున మనమతనికి మేడమీద చిన్నగది కట్టించి అందులో అతని కొరకు మంచము, బల్ల, పీట, దీప స్తంభము నుంచుదము. అతను మనయొద్దకు వచ్చునప్పుడెల్లా అందులో బసచేయవచ్చునని చెప్పెను.

తనకు ఆహారము పెట్టుటయేకాక విశ్రాంతి కొరకు గదికట్టించిన ఆ స్త్రీ మీద ఎలీషాకు చాలా గౌరవము కలిగినది. ఆమె ఇంత ఔదార్యము తన యెడల కనపరచి నందుకు ఆమెకు ఏదైనా ప్రతిఫలము కలుగజేయవలెనని తన పనివాడైన గేహజీతో ఆమెను పిలిపించాడు. ఆమె వచ్చినప్పుడు – 'నీవు ఇంత శ్రద్ధాభక్తులు మా యందు కనుపరచితివి. నీకు నేనేమి చేయవలెను. రాజుతోనైననూ, సైన్యాధిపతితోనైననూ నిన్నుగూర్చి మాటలాడగోరుచు న్నావా?' అని అడిగించినప్పుడు, ఆమె 'నేను నా స్వజను లలో కాపురమున్నాను' అని ఆమె క్రిందకు వెళ్ళి పోయింది.

ఇశ్రాయేలు దేశాన్ని అప్పుడు రాజైన యెహోరాము పరిపాలిస్తున్నాడు. కొంతకాలం క్రితం యెహోరాము ఇంక ఇద్దరు రాజులతో కలసి అమ్మోనీయుల మీదకు యుద్ధము నకు బయలుదేరినప్పుడు నీళ్ళు లేక మరణాపాయంలో ఉన్నప్పుడు దైవశక్తి వలన ఎలీషా వారిని బ్రతికించి యుద్ధంలో జయము కలుగునట్లు చేసెను. ఇప్పుడు ఎలీషా రాజుతో ఏమి చెప్తే అది నెరవేరుస్తాడు. రాజసంస్థానములో ఎలీషా యొక్క పలుకుబడి అందరికీ తెలుసు.

ఈమె దైవజనునిగా ఎలీషాయందు భయభక్తులు కనుపరచినదేగాని తద్వారా తను ఏదైనా మేలు పొందవలె ననిగాదు. ఈమె చాలా ఆస్తిపరురాలు. ఈమెకు ఏదీ కొదువలేదు. మరి తన బంధువులలో ఎవరికైనా సైన్యాధిపతి ద్వారా మంచి ఉద్యోగం సంపాదించవచ్చును గదా! ఒకవేళ తనకు ఎంత ఆస్తి ఉన్నా ఎలీషా మాట ప్రకారము రాజుగారి ద్వారా ఇంకా ఆస్తి సంపాదించుకోవచ్చుగదా!

ఆమెకు సంతానము లేకపోవచ్చు. సంతానహీనులం దరూ తమ ఆస్తులను పరుల కొరకు ఖర్చు చేస్తున్నారా? దైవభక్తిగల వారివలె కనబడువారు వారికి కలిగినది వదులు కుంటున్నారా? ఈ స్త్రీ ఇతరులకై ఆలోచించునది. దేవుని ప్రేమ ఈమె హృదయంలో ఉంది. దేవుడు ఆమెకు ఇచ్చినవి. ఆమెను సంతృప్తిపరిచినవి కావసినంత ఆస్తిమాత్రమే కాదు. స్వజనుల మధ్య జీవించటం అన్నింటికంటే మించిన ఆస్తి కదా! ఉపచారము చేయుట ఆమె అభ్యసించినది. అందుకు ప్రతిఫలము దేవుడు అనుగ్రహించినా, అనుగ్రహించక పోయినా ఇప్పుడు దేవుడు తనను ఉంచిన స్థానములో నుండి ఎదగాలని అనుకోలేదు. అందరికీ బిడ్డలనిచ్చే దేవుడు తనకు అన్యాయ చేశాడనలేదు. ఇంతెందుకు ఆమె

ఇతరులను గురించి ఆలోచించిందేగాని తనను గూర్చి తాను ఆలోచించుటలేదు.

అయితే దేవుడు ఆమె చరిత్రను తన పరిశుద్ధ గ్రంథములో యిమడ్చ దలిచాడు. ఎలీషా మనసు బాగా లేదు. గేహజీని పిలిచి ఆమె నేనేమి చేయుగోరుచున్నదని వానినడిగితే, 'ఆమెకు కుమారుడు లేదు. అంతేకాక ఆమె పెనిమిటి ముసలివాడని చెప్పెను. అప్పుడు ఎలీషా ఆమెను మరలా పిలిపించాడు. ఆమె వచ్చి ద్వారము ముందు నిలిచింది, అప్పుడు ఎలీషా ఆమెతో 'మరుసటి యేట ఈ ఋతువున నీ కౌగిట కుమారుడు ఉండును' అని అన్నాడు. 'దైవజనుడైన నా యేలినవాడా, అలాగు పలుకవద్దు. నీ దాసురాలనైన నాతో అబద్ధము ఆడవద్దు' అన్నది. తన పెనిమిటి వృద్ధుడ య్యాడు. వయసులో ఉన్నప్పుడు వారసుని కొరకు పరితపించింది. ఎంతో ఆశపడియుండవచ్చు. సంవత్సర ములు గడిచే కొలది ఆ ఆశ చచ్చిపోయింది. ఇప్పుడు ఎలీషా పలికిన మాట అసంభవముగా అనిపించింది. ఆయన మాట నెరవేరాలని హృదయంలో ఆశ ఉన్నప్పటికీ అది అబద్ధము, అసాధ్యము అనిపించింది. తన విశ్వాసానికి, నిరీక్షణకు అతీతమైనదిగా అనిపించింది. ఆమెకు దుఃఖము, సంతోషం రెండింటిలో బేధం కనిపించకుండా ఉంది. కాని ఆ స్త్రీ గర్భవతియై మరుసటి ఏట ఎలీషా తనతో చెప్పిన కాలమున కుమారుని కనినది. ఎలీషా ప్రవక్తతో ఆమె తన అవసరతలు చెప్పుకోలేదు. దేవుడు తనకిచ్చిన బాధ్యత, తన పెనిమిటి, పనివారు, స్వజనులు, ఆస్థి వీటితో తలమునకలై పోవలసిన ఘనురాలు దైవజనుని గురించి ఆలోచిస్తుంది. తను వింటున్న వాక్యాన్ని ధ్యానిస్తుంది. అవి మాత్రమే ఆమె చేయగల్గిన పనులు. ఇవన్నీ సక్రమంగా చేస్తే దేవుడను గ్రహించే దీవెనను ఆపగలిగినవారెవరు?

శిష్యుడని ఎవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ళు మాత్రం త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టు కొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని యేసుప్రభువు చెప్పెను. కనుక, ప్రభువునందు విశ్వాసముంచిన మనము మన విశ్వాసమును షూనేమియురాలివలె క్రియలలో కనపరచుదుము గాక! విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటరిగా ఉండి మృతమైనదగును.

## కొడవటికంటిగారి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | రూ. 40 |
| 2. | జప్నత్పనేహు | రూ. 45 |
| 3. | ఆసెనతు | రూ. 150 |
| 4. | అపొస్తలుడు | రూ. 60 |
| 5. | బర్నబా | రూ. 30 |
| 6. | తిమోతి | రూ. 40 |
| 7. | నా చిత్తానుసారుడు | రూ. 110 |
| 8. | గుంట నుండి మింటికి | రూ. 50 |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | రూ. 60 |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | రూ. 65 |
| 11. | తోటలో పనివాడు | రూ. 20 |
| 12. | గోత్రకర్త (యాకోబు) | రూ. 50 |
| 13. | నా కుటుంబము | రూ. 25 |
| 14. | నా దూత (బాప్తిస్మమిచ్చు యోహాను) | రూ. 50 |
| 15. | నా కుమారి (రూతు) | రూ. 60 |
| 16. | నా స్నేహితుడు | రూ. 50 |
| 17. | అంత్యదినములలోని యదార్ధ ప్రవక్త | రూ. 50 |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | రూ. 65 |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | రూ. 65 |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | రూ. 65 |
| 21. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | రూ. 65 |
| 22. | సువార్తలలోని యేసుకధ | రూ. 75 |
| 23. | యేసుకధ రెండవ భాగం | రూ. 75 |
| 24. | యేసుకధ మూడవ భాగం | రూ. 75 |
| 25. | జీవనమంతయు | రూ. 40 |
| 26. | టాల్‌స్టాయ్ కధలు 1 భాగము | రూ. 65 |
| 27. | టాల్‌స్టాయ్ కధలు 2వ భాగము | రూ. 65 |
| 28. | ఓ చినుకునవుతా... | రూ. 30 |
| 29. | మిక్కిలి సాత్వికుడు | రూ. 150 |
| 30. | విశ్వాసము విజయము-1 | రూ. 70 |
| 31. | విశ్వాసము విజయము-2 | రూ. 70 |
| 32. | విశ్వాసము విజయము-3 | రూ. 70 |
| 33. | హదస్సా | రూ. 70 |

పుస్తకములు కావలసినవారు :
రెవ. డా॥ కొడవటికంటి ఇమ్మానియేల్ రాజేంద్ర
కృపాదానంగారివీధి, క్లౌపేట, 6వ లైను
ఒంగోలు-523001
ప్రకాశం జిల్లా, ఫోన్ : 9440217726

చిన్నపిల్లల పేజి

# అమూల్యమైన బహుమానం

న్యూయార్క్‌లోని ఒక పెద్ద చర్చి ముందు ఉన్న క్రిస్మస్ ట్రీ ముందు చాలా క్రిస్మస్ గిఫ్ట్ పెట్టి ఉన్నాయి. క్రిస్మస్ సమయం కావడంతో వాతావరణం చాలా చలిగా ఉన్నప్పటికి రోడ్లన్నీ రద్దీగా ఉన్నాయి. వీధులన్నీ విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా వెలగిపోతున్నాయి. విద్యుద్దీపాల కంటే అక్కడే నిలబడి ఆ క్రిస్మస్ గిఫ్ట్‌ను ఎంతో ఆసక్తిగా చూస్తున్న రోజి కళ్ళు ఇంకా కాంతివంతంగా మెరుస్తున్నాయి.

క్రిస్మస్ ట్రీ వద్ద ఉంచబడిన క్రిస్మస్ బహుమానాలు ఎంతో ఆకర్షణీయంగా రంగురంగుల మెరిసే కాగితాలతో అలకరింపబడి రకరకాల ఆకారాలలో, రకరకాల పరిమాణాలలో అక్కడ చేరి ఉన్న అందరి పిల్లల మనసులను ఆకర్షిస్తున్నాయి. పిల్లలందరూ కేరింతలు కొడుతూ ఆ క్రిస్మస్ ట్రీ వద్ద గుమికూడారు. రోజికి కూడా ఆ క్రిస్మస్ బహుమానం పొందాలని, వాటిని దగ్గరగా చూడాలని ఉంది కాని అందరి పిల్లల మధ్యలోకి వెళ్ళడానికి రోజి సంకోచిస్తు కాస్త దూరంగా నిలబడి చూస్తుంది. ఎందుకంటే అక్కడ పెట్టబడిన బహుమానాలు ఆ చర్చి సభ్యులైన వారి పిల్లల నిమిత్తం ఉంచబడినవి. రోజి ఒక అనాథ కాబట్టి అక్కడ ఉన్న బహుమతులు తీసుకునే అధికారం తనకు లేదని రోజికి తెలుసు. కానీ ఎప్పుడు ఎవరి నుండి బహుమానం పొందని రోజీ రంగుల రంగుల కాంతులీనుతున్న ఆ బహుమానాలలో ఒకటి తాను పొందాలని ఆశపడింది. ఒంటరియై, అనాథగా బ్రతుకుతున్న తను, ఈ జీవితంలో ఎవరి నుండైనా బహుమానం పొందగలనా? అని ఆలోచించసాగింది. రోజీ ప్రాణం ఉసూరుమన్నది. దిగాలుగానే ఒక మూలను నిలబడి వాక్యానంతరం పంచే ఫలహారం కోసం వేచిచూడ సాగింది దిగాలుగా.

చర్చిలో ఫాదర్ వాక్యం చెబుతున్నారు. ఆయన కూడా బహుమానం గురించే చెబుతున్నారు. తనకు దొరకని, తాను ఎప్పటికి పొందలేని దాని గురించి వినడం చాలా ఇబ్బందిగా అనిపించి అక్కడ నుండి వెళ్ళిపోవాలనుకుంది. ఇంతలో ఫాదర్ ఈ బహుమానం ఉచితం అని చెప్పడం విని ఆశ్చర్యపోయింది. అదేంటి బహుమానం అంటేనే ఉచితంగా ఇచ్చేది కదా! అని అనుకుంటూ పాస్టర్‌గారు చెప్పే మాటలను శ్రద్ధగా ఆలకించసాగింది.

పాస్టర్‌గారు రక్షణను గూర్చి బోధిస్తున్నారు. యేసయ్య తన ప్రాణాన్ని సిలువలో ధారపోసి సంపాదించిన రక్షణ మనకు ఉచితంగా ఇవ్వబడుతుందని, ఆ బహుమానం అందరికి అందుబాటులో ఉన్నదని, దానిని స్వీకరించిన వారికి అది సొంతమౌతుందని చెప్పారు. ఎంత ఆలోచించినా రోజికి ఏమి అర్థం కాలేదు. బహుమానం ఉచితం అనే రెండు మాటలు తప్ప. ఇంతలో క్రిస్మస్ ట్రీ వద్ద పెట్టబడిన బహుమానాలను తీసుకొనుటకు పిల్లలకు అనుమతి ఇవ్వబడింది. పిల్లలందరూ అరుస్తూ, కేరింతలు కొడుతూ అన్నిటికంటే పెద్ద బహుమానం పొందాలని తమ తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి కావలసిన గిఫ్ట్ బాక్స్‌ను వారు తీసుకుని సంతోషంగా, తమ తల్లిదండ్రులకు తాము పొందిన బహుమతిని చూపిస్తున్నారు. అందరూ వెళ్ళిపోయారు. రోజి ఒక్కతే మౌనంగా ఏడుస్తూ క్రిస్మస్ ట్రీని చూస్తు నిలబడి ఉంది. తనకు క్రిస్మస్ గిఫ్ట్ లేదు, తాను పొందిన బహుమానం చూపించడానికి తనకంటూ ఎవరూ లేరని దుఃఖంతో రోజీ కళ్ళ వెంట నీరు ధారగా కారుతుంది.

అటుగా వస్తున్న ఫాదర్ క్రిస్మస్ ట్రీ వద్ద ఆగి చుట్టూ చూశాడు కనుచూపు మేరలో ఎవరో అమ్మాయి నిలబడి ఉండటం గమనించి దగ్గరకు రమ్మని పిలిచాడు. రోజి తన కన్నీళ్ళు తుడుచుకొని ఫాదర్ వద్దకు పరుగుతీసింది. పాప నువ్వు క్రిస్మస్ గిఫ్ట్ తీసుకున్నావా అడిగాడు ఫాదర్ రోజిని. లేదు ఫాదర్ అన్నది రోజి ఏడ్పు ముఖంతో. ఏ ఎందుకని తీసుకోలేదు? అడిగాడు ఫాదర్ ఆశ్చర్యంగా. నేను ఈ చర్చి సభ్యురాలను కాదు, నేనొక అనాధను అన్నది తల

వంచుకొని. ఫాదర్ మనసు ద్రవించింది. ఫాదర్ రోజి గడ్డం పట్టుకొని తల పైకెత్తుతూ నువ్వు ప్రత్యేకమైన దానివి అందుకే నీ కొరకు దేవుడు ఒక బహుమానాన్ని దాచి ఉంచాడు అన్నాడు. నిజంగానా? అడిగింది రోజి మెరిసే కళ్ళతో. నిజం కావలంటే చూడు ఆ క్రిస్మస్ ట్రీ వద్ద నీ కొరకే ఒక గిఫ్ట్ వేచి చూస్తుంది అన్నాడు చిరునవ్వుతో. రోజి ట్రీకి దగ్గరగా వెళ్ళి చూస్తే నిజంగానే అక్కడ ఒక గిఫ్ట్ బాక్స్ ఉంది. రోజి తన కళ్ళను తానే నమ్మలేకపోయింది. సంతోషంతో కేరింతలు కొడుతూ గబగబ ఆ గిఫ్ట్‌బాక్స్‌ను అందుకొంది. రోజి ఆనందానికి హద్దులు లేవు.

గిఫ్ట్‌బాక్స్‌లో కొన్ని చాక్లెట్స్, ఒక మంచి పింక్ ఫ్రాక్‌తో పాటు ఒక క్రొత్త నిబంధన ఉంది. పింక్‌ఫ్రాక్‌ను చూడగానే రోజి కళ్ళు మెరిశాయి. ఆనందంతో, కృతజ్ఞతతో రోజి తన బహుమానాన్ని ఫాదర్‌కి చూపింది. ఫాదర్ రోజి భుజాన్ని తట్టి గాడ్ బ్లెస్‌యు మై చైల్డ్ అని చెప్పి వెళ్ళిపోయాడు. రోజి తన క్రొత్త పింక్ గౌనును చూసుకుంటు మురిసిపో సాగింది. హఠాత్తుగా ఏదో గుర్తుకొచ్చిన రోజి నడుస్తూ వెళ్తున్న ఫాదర్ వద్దకు పరుగెత్తింది.

ఫాదర్ ఫాదర్ అన్న పిలుపు విని ఆగి వెను తిరిగిన ఫాదర్‌ను చూసి రోజి, ఫాదర్, ఇందాక మీరు చెప్పిన బహుమానం ఉచితం అన్నారు అది ఇదేనా అడిగింది రోజి అమాయకంగా. ఫాదర్ నవ్వి, రోజి చేతిలోని గిఫ్ట్‌బాక్స్‌లోని బైబిల్‌ను తీసి రోజికి ఇస్తూ ఇదే ఆ బహమానం, అయితే దీనిని ప్రతిరోజు చదవాలి. అప్పుడు నువ్వు దానిని స్వీకరించి నట్లు. దేవుడు నీకు ఇచ్చిన ఈ బహుమానాన్ని నీవు స్వీకరిస్తావా అడిగాడు ఫాదర్. స్వీకరిస్తున్నాను అన్నది రోజి మెరిసే కళ్ళతో.

దేవుడు తన కొరకై ఏర్పాటు చేసిన బహమానాన్ని ఎంతో అపురూపంగా చూడడమే కాక ఫాదర్ చెప్పినట్లు క్రొత్త నిబంధనను శ్రద్ధగా చదవుతూ దేవుడు తనకు ఇచ్చిన అమూల్యమైన రక్షణ అనే బహుమానమను పొందుకుంది.

**పరిశుద్ధగ్రంథ పరిశోధనా పట్టిక - 13 జవాబు**


| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 యో | ■ | 2 పా | ■ | 3 మి | ■ | 4 షి | ■ | 5 మీ |
| 6 త | 7 బే | రా | ■ | ఖా | ■ | 8 వ | 9 నా | నా |
| ■ | తే | ■ | 10 లా | యే | లు | ■ | దీ | ■ |
| 11 నా | లు | 12 క | ■ | లు | ■ | 13 చా | పు | 14 ము |
| బో | ■ | 15 యో | బీ | అ | గ | లు | ■ | ష్ట |
| 16 తు | 17 పా | ను | ■ | ప | ■ | 18 ను | 19 ను | క |
| ■ | రా | ■ | 20 సు | వా | ర్త | ■ | ద్యో | ■ |
| 21 పా | ను | 22 పు | ■ | ది | ■ | 23 ద్దో | గి | 24 మె |
| పు | ■ | రే | ■ | తో | ■ | ఇ | ■ | నే |

**పరిశుద్ధ గ్రంథ పరిశోధనా పట్టిక - 13**
**సరైన జవాబులు పంపించిన వారు**

1. **డి. మెర్సీ ఇశ్రాయేల్, నెల్లూరు**
2. **కె. రూత్ ఇవాంజిలిన్, హైదరాబాద్**
3. **టి. వాణికుమారి, కర్నూలు**
4. **కె. అబ్రాహాము, ఖమ్మం**
5. **శ్రీమతి బి. ఆనీమేరి, హైదరాబాద్**
6. **బి. ఎస్తేరు, గుంటూరు**
7. **పి. శాంతాగ్రేస్, మచిలీపట్నం**

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**



# పరిశుద్ధ గ్రంథ పరిశోధనా పట్టిక -14

**అడ్డం:**

1. అబీయాము కుమారుడు (2) (1రాజులు)
3. యేసు పాదములకు మరియ పూసిన అత్తరు తిరగ బడింది (4) (యోహాను)
6. సౌలు పెద్ద కుమార్తె (3) (1 సమూ)
8. యూదుల శత్రువు (3) (ఎస్తేరు)
9. తారుమారైన యోతాము కుమారుడు (3) (2 రాజులు)
11. బుద్ధిమంతుడు ----నకు పోవు జీవమార్గమున నడుచుకొనును (3) (సామె) (తిరగబడింది)
12. తిరగబడిన మహాదూతలు ఏకవచనం (3)(యెషయా)
13. మరియ యోసేపులకు ఎక్కడ స్థలము దొరకలేదు (2) (లూకా) (తిరగబడింది)
14. ఉజ్జీయేలు పెద్దకుమారుడు (2) (1దిన)
15. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నివసించిన ప్రదేశం తిరగబడి కొమ్ము కోల్పోయింది (3) (ఆది)
16. దేవునిరాజ్యము ఈ గింజను పోలియున్నది (2) (మార్కు)
17. ఆయన --- లేనిదానిని ఇల్లాలుగాను, కుమాళ్ల సంతోషముగల తల్లిగాను చేయును (2) (కీర్తన)
18. తిరగబడిన ఫిలిష్తీయుల దేవత (3) (న్యాయా)
20. తిరగబడిన యొప్పేలోని దొర్కా అను మారుపేరు గల శిష్యురాలు (3) (అపొ.కా)
21. తిరగబడిన అబ్రాహాము కెతూరాల మూడవసంతానం (3) (ఆది)
23. విశ్వాసమును బట్టి పౌలుకు నిజమైన కుమారుడు(3)
25. తిరగబడిన యాకె కుమారుడు (3) (సామెతలు)
27. ప్రజాసంఖ్య కాలంలోసిరియాదేశాధిపతి (4) (లూకా)
28. నా కంట --- ఒలుకుచున్నది (2) (విలాప)

**నిలువు:**

1. 'అలాగున జరుగును గాక' అను అర్థమిచ్చు మాట (3) (సంఖ్యా)
2. అడవి బీడులు ---- చిలకరించుచున్నవి(2) (కీర్తనలు) (తోక తెగింది)
3. దర్శనము ద్వారా పౌలును సువార్తకు పిలిచిన దేశం మొదటి రెండక్షరాలు (2) (అపొ.కా) (క్రింద నుండి పైకి)
4. వారి పండ్ల నుండి హేయమైన ---- నేను తీసివేయు దును (4) (జెకర్యా) (తారుమారు)
5. రెక్కలు గల దేశము జలముల మీద -----లలో రాయబారులను పంపుచున్నది (5) (యెషయా)
7. తలక్రిందులైన యెరికోలోని వేశ్య (3)(యెహో)
8. యెహూ కుమారుడు యెహోయా--- (2) (2రాజులు)
10. యోసేపు భార్య (4) (ఆది)
12. నా పెదవుల ద్వారమునకు --- పెట్టుము (2) (కీర్తన) (తిరగబడింది)
13. 62,700మంది సేన లెక్కింపబడిన గోత్రం తిరగబడింది (4) (సంఖ్యా)
14. తారుమారైన 'చిన్నదానా లెమ్ము' అను అర్థమిచ్చు మాట (5) (మార్కు)
16. లెమెకు భార్య (2) (ఆది)
17. వారు యాకోబు ---- మ్రింగివేసియున్నారు (4)(కీర్త)
19. ప్రవక్తయైన హోషేయ భార్య (3)(హోషేయ)
21. స్తుతి వికృతి (2)
22. తారుమారైన జిల్పా యాకోబుల కుమారుడు(3) (ఆది)
24. యథార్థ హృదులను రక్షించు దేవుడే నా కేడెమును --- వాడై యున్నాడు (2) (కీర్తన)
26. నఫ్తాలి కుమారుడు (2) (ఆది)